

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

వైసీపీ విధ్వంస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే పొత్తు. జగన్ ఓటమికే కాదు.. రాష్ట్రాన్ని గెలిపించడం కోసం పొత్తు. రాష్ట్ర విస్తృత ప్రయోజనాల కోసం 3 పార్టీలు చేతులు కలిపాయి. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలు కలిసి పనిచేయాలి. విభేదాలు పక్కన పెట్టి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు.. ప్రతి సీటు ముఖ్యమే. వాడవాడలా మూడు జెండాలు కలిసి సాగాలి. మళ్లీ రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే కేంద్ర సహకారం అవసరం.

- నారా చంద్రబాబునాయుడు



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదరులకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. నెలవంక కనిపించటంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ దీక్షలు ప్రారంభం..

ముస్లిం సోదరులకు చంద్రబాబు శుభాకాంక్షలు



దివ్య ఖురాన్ అవిర్భవించిన పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా... నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు టీడీపీ అధినేత చంద్రబాబు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల ఉపవాస దీక్షను విజయవంతంగా కొనసాగించేలా మీకు శక్తిని, ఆరోగ్యాన్నీ ప్రసాదించాలని అల్లాను ప్రార్థిస్తున్నానన్నారు.

# ప్రతి ఓటూ.. ప్రతి సీటూ ముఖ్యమే

## బాబు బూత్‌లెవల్ సందేశం

- టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న 56 వేలమంది కార్యకర్తలు, నాయకులు
- పొత్తు ప్రయోజనాలు, లక్ష్యాలు వివరించిన చంద్రబాబు
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే మూడుపార్టీల పొత్తు అని స్పష్టీకరణ
- ఎన్నికల సన్నద్ధత, పొత్తులు, అభ్యర్థుల పనితీరుపై చర్చ
- పలు సర్వేలు, నివేదికల ఆధారంగా వివిధ అంశాలపై నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం

2



- సూపర్ -6 ఇంటింటి ప్రచారంలో పనితీరు కనబరిచిన వారిని అభినందించిన పార్టీ అధినేత

59 కౌంట్‌డౌన్ కామెంట్రీ



మేదరమెట్ల 'సిద్ధం' బండారం బయటపడటంతో తాడేపల్లి శిబిరం సైలెంటైంది. ఈ అంశంపై విపక్షాలు విరుచుకుపడకముందే.. వైసీపీ అభిమాని గీతాంజలి మరణాన్ని స్క్రీన్‌మీదకు తెచ్చి చిల్లర వేషాలకు దిగింది వైసీపీ.

ముషి ముషి ముషి నవ్వుల్తో
మురిసిపోతు నియంతా..!
బారికేడ్లు ఇరగదీసి
పారిపోతు జనమంతా..!!

వై-సింబల్ వేదికపై
వణికెనులే క్యాట్‌వాక్కు
వై-నాట్ ఓటమికది
నిలువెత్తు ట్రేడ్‌మార్క్!!

చేస్తానని చెపుతావు
చెయ్యి'నెత్తినెడతావు!
ఎన్నిసార్లు నమ్మతారు
చేవలేని నియంతవు.!?

బిల్డప్పులు కట్టిపెట్టు
గెలుపుతోవ లేనె లేదు!
'సిద్ధ'మింక సరిపెట్టు
ఉన్న పరువు పోకముందు!!

-మహాదేవ

## చిలకలూరిపేట సభకు..

# నేటి ఉదయం భూమిపూజ



- నవశకానికి నాంది పలికేలా భారీగా సభ
- రాతియుగం నుండి రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపు నడిపించేందుకే మూడు పార్టీల పొత్తు
- 2014 ఎన్నికల ఫలితాన్ని తిరగరాసేలా ఏపీలో మళ్లీ ప్రభంజనం
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధీమా
- 17వ తేదీ సభ ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో లోకేష్ సమావేశం

- వివరాలు 2 పేజీలో..



## చిలకలూరిపేట సభకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయండి

డీజీపీకి అచ్చెన్నాయుడు లేఖ

- వివరాలు 2 పేజీలో..

## శవ రాజకీయాలు జగన్‌కు అలవాటే

- జీవీ రెడ్డి

- వివరాలు 3 పేజీలో..

## నరసరావుపేటలో రెచ్చిపోయిన వైసీపీ మూకలు

- వివరాలు 3 పేజీలో..

## ఉద్యోగసంఘ నేత వెంకట్రామిరెడ్డిని సస్పెండ్ చేయాలి

సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు

- వివరాలు 3 పేజీలో..

## గీతాంజలి మృతిపై వైసీపీ అసత్య ప్రచారం

- తంగిరాల సౌమ్య

- వివరాలు 4 పేజీలో..

## జనం దృష్టి మళ్లించేందుకే.. చంద్రబాబుపై తప్పుడు కేసులు

- మర్రెడ్డి

- వివరాలు 4 పేజీలో..

## జగన్‌రెడ్డి సంక్షేమ లెక్కలన్నీ అబద్ధాలే

- శ్యామ్‌చంద్ర శేషు

4

## హర్యానా నూతన సీఎంగా నాయబ్ సింగ్ సైనీ

5

# ప్రతి ఓటూ.. ప్రతి సీటూ ముఖ్యమే

## బాబు బూత్‌లెవల్ సందేశం

- టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న 56 వేలమంది కార్యకర్తలు, నాయకులు
- పొత్తు ప్రయోజనాలు, లక్ష్యాలు వివరించిన చంద్రబాబు
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే మూడుపార్టీల పొత్తు అని స్పష్టీకరణ
- ఎన్నికల సన్నద్ధత, పొత్తులు, అభ్యర్థుల పనితీరుపై చర్చ
- పలు సర్వేలు, నివేదికల ఆధారంగా వివిధ అంశాలపై నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం
- సూపర్ -6 ఇంటింటి ప్రచారంలో పనితీరు కనబరిచిన వారిని అభినందించిన పార్టీ అధినేత

అమరావతి: రాష్ట్రంలోని ప్రతి ఓటూ, సీటూ ముఖ్యమేనని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే మూడు పార్టీల పొత్తు అని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ బూత్‌లెవల్ కార్యకర్తలు, నాయకులతో చంద్రబాబు మంగళవారం టెలీకాన్ఫరెన్స్‌ద్వారా మాట్లాడుతూ వైసీపీ విధ్వంస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం మూడు పార్టీలు మళ్లీ చేతులు కలిపాయన్నారు. జగన్ రాష్ట్రాన్ని పూర్తిగా విధ్వంసం చేశాడు. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేశాడు. జగన్ రివర్స్ పాలనలో నష్టపోయిన రాష్ట్రంపై బాధ్యతతో... దుష్ట పాలనను అంతం చేయడానికి బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. మళ్లీ రాష్ట్రాన్ని గాడిన పెట్టాలి అంటే కేంద్ర సహకారం అవసరం అన్నారు. తెలుగు దేశం పార్టీ ఎన్డీఏలో గతంలో భాగస్వామిగా ఉంది. 25ఏళ్ల క్రితమే ఎన్డీఏలో కీలక భాగస్వామిగా తెలుగు దేశం పని చేసింది. పోలవరం పూర్తికి, రాజధాని నిర్మాణానికి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రసాయం ఎంతో అవసరం. మన ప్రభుత్వ హయాంలో కేంద్ర నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఈరోజు గ్రామాల్లో కనిపిస్తున్న ప్రతి రోడ్డు నాడు మన హయాంలో వేసినదే. కేంద్ర ప్రభుత్వంలో మనం భాగస్వామిగా ఉన్న ప్రతి సందర్భంలో రాష్ట్రానికి న్యాయం జరిగిందని చంద్రబాబు అన్నారు.



### స్వప్రయోజనాలు చూసుకోని పార్టీ టీడీపీ

రాష్ట్ర ప్రయోజనాలు తప్ప స్వప్రయోజనాలు ఆశించని పార్టీ తెలుగుదేశం అని అందరికీ తెలుసు. మూడు పార్టీల పొత్తు జగన్‌ను ఓడించడం కోసమే కాదు.. రాష్ట్రాన్ని గెలిపించడం కోసం. రాష్ట్ర విస్తృత ప్రయోజనాల కోసం మూడు పార్టీలు చేతులు కలిపాయి... కింది స్థాయిలో నేతలు, కార్యకర్తలు కూడా కలిసి పనిచేయాలి. విభేదాలను పక్కన పెట్టి... గెలుపు ఒక్కటే లక్ష్యంగా పనిచేయాలి. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటూ...ప్రతి సీటూ ముఖ్యమే. వాడవాడలా మూడు జెండాలు కలిసి సాగాలి. అనేక సర్వేలు చేసి, నూతన విధానాల ద్వారా అభ్యర్థులు ఎంపిక చేశాం... నియోజకవర్గాల్లో పార్టీ ప్రకటించిన అభ్యర్థికి ప్రతిఒక్కరూ మద్దతుగా నిలవాలి. వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలి... కూటమి 160పైగా సీట్లు సాధించాలి. అభ్యర్థుల ప్రకటనతో పార్టీలో జోరు పెరిగింది... క్షేత్రస్థాయిలో జోష్ వచ్చిందని చంద్రబాబు చెప్పారు.

### పనితీరు బాగాలేకుంటే మార్చేస్తాం

టిక్కెట్ పొందిన నేతల పనితీరుపై చివరి నిమిషం వరకు సమీక్షిస్తాం. ప్రజల్లో లేకపోయినా, మంచిపేరు తెచ్చుకోకపోయినా మార్చడానికి వెనుకాడను. రా.. కదలి రా, శంఖారావం కార్యక్రమాలు సూపర్ హిట్ అయ్యాయి. కార్యకర్తల్లో నమ్మకం నింపాయి. ప్రజలను చైతన్య పరిచాయి. ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటుకు బాటలు వేశాయి. నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా భువనేశ్వరి బాధిత కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటికి 149మంది బాధిత కుటుంబాలకు భువనేశ్వరి ఆర్థిక సాయం అందించారు. ప్రతి బాధిత కుటుంబాన్ని ఆదుకునే వరకూ నిజం గెలవాలి కార్యక్రమం కొనసాగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

### కొత్త చరిత్ర సృష్టించాలి

చిలకలూరిపేటలో 17వ తేదీ జరిగే సభకొత్త చరిత్ర సృష్టించాలి. ప్రజల భాగస్వామ్యంతో కనీవినీ ఎరగని రీతిలో సభను సక్సెస్ చేసి సత్తా చాటాలి. విధ్వంస పాలనలో శిథిలంగా మారిన రాష్ట్రాన్ని నిల బెట్టడంలో తొలి అడుగే ఉమ్మడి సభ. ప్రధాని పాల్గొనే సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నా. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు మూడు పార్టీలు చేస్తున్న ప్రయత్నానికి ప్రతి పౌరుడు మద్దతుగా నిలవాలని కోరుతున్నానని చంద్రబాబు అన్నారు.

### అక్రమాలనే నమ్ముకున్న జగన్

జగన్ జనాన్ని నమ్ముకోలేదు... పోలింగ్‌లో అక్రమాలనే నమ్ముకున్నాడు. పార్టీ నేతలు, అభ్యర్థులు ప్రతి అంశాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తేవాలి. ప్రతి అభ్యర్థి ఒక న్యాయవాదిని నియమించుకుని ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలి. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తరువాత వైసీపీ ఆగడాలు... తప్పుడు అధికారుల ఆటలు సాగవు. ఇప్పటికే ఆర్టీసీ అధికారులు బస్సులు ఇచ్చేందుకు అంగీకరించారు...అధికారులు అంతా ఆలోచించుకోవాలి. మాకు మద్దతుగా ఉండమని కోరడం లేదు... చట్టబద్ధంగా పని చేయమని కోరుతున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### పోలింగ్ ముగిసేవరకు విశ్రమించొద్దు

ప్రజలు మూడు పార్టీల పొత్తును స్వాగతిస్తున్నారు. వారికి నాయకత్వాన్ని ఇచ్చి ఓట్లు వేయించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. పోలింగ్ ముగిసే రోజు వరకు ఏ కార్యకర్తా... ఏ నాయకుడు విశ్రమించవద్దు.. టీడీపీ, బీజేపీ, జనసేన గెలుపు ఇప్పుడు చారిత్రక అవసరం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కాగా ఈ టెలికాన్ఫరెన్స్‌లో క్లస్టర్, యూనిట్, బూత్ లెవల్ వరకు 56 వేల మంది పార్టీ యంత్రాంగం పాల్గొన్నారు. సూపర్ సిక్స్ డోర్ టు డోర్ ప్రచారంలో పనితీరు కనబరిచిన వారిని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

---

### చిలకలూరిపేట సభకు తగిన
## భద్రతా ఏర్పాట్లు చేయండి
**డీజీపీకి అచ్చెన్నాయుడు లేఖ**



అమరావతి, చైతన్యరథం: ఈనెల 17వ తేదీన చిలకలూరిపేట వద్ద టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న బహిరంగసభకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర డీజీపీకి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు మంగళవారం లేఖ రాశారు. చిలకలూరిపేటలోని బొప్పూడి అంజనేయ స్వామి ఆలయం వద్ద ఈనెల 17వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి ఎనిమిది గంటల వరకు బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈసభలో ప్రధాని నరేంద్ర మోడీతోపాటు టీడీపీ అధినేత ఎన్.చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్.. మూడు పార్టీల నేతలు పాల్గొంటు న్నారని తెలిపారు. ఈ సభకు రాష్ట్రంతోపాటు పొరుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరవ్వనున్నా రని అన్నారు. వీరితోపాటు మూడు పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు, సానుభూతిపరులు కూడా పెద్ద ఎత్తున హాజరౌతున్నారని, ఈ నేపథ్యంలో బహిరంగ సభకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని డీజీపీని అచ్చెన్నాయుడు కోరారు. అదే విధంగా సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు కూడా చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు ఆ లేఖలో కోరారు.

---

### చిలకలూరిపేట సభకు..
# నేటి ఉదయం భూమిపూజ

- నవశకానికి నాంది పలికేలా భారీగా సభ
- రాతియుగం నుండి రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపు నడిపించేందుకే మూడు పార్టీల పొత్తు
- 2014 ఎన్నికల ఫలితాన్ని తిరగరాసేలా ఏపీలో మళ్లీ ప్రభంజనం
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధీమా
- 17వ తేదీ సభ ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో యువనేత సమావేశం



అమరావతి: నవశకానికి నాంది పలికేలా ఈనెల 17వ తేదీన చిలకలూరిపేటలో సభ జరగనుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రాతియుగం నుండి రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపు నడిపించేందుకే మూడు పార్టీల పొత్తు అని వివరించారు. 2014 ఎన్నికల ఫలితాన్ని తిరగ రాసేలా ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తుతో మళ్లీ ప్రభంజనం సృష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో విధ్వంసం అయిన రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు చేతులు కలిపిన మూడు పార్టీల పొత్తును ప్రజలు ఆహ్వానిస్తున్నారన్నారు. చిలకలూరిపేట సభను మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో నేతలతో 13 ముఖ్య సమన్వయ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీల సభ్యులతో మంగళవారం లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, బీజేపీ, జనసేన ముఖ్యనేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... బుధవారం ఉదయం 9.30 గంటలకు బొప్పూడిలో భూమి పూజ జరుగుతుందన్నారు. ఎన్డీఏలో టీడీపీ చేరిన తర్వాత జరుగుతున్న తొలి సభ ఇది అని, సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేద్దామన్నారు. సభకు లక్షలాది మంది తరలివస్తారని, చరిత్రలో నిలిచేలా సభను నిర్వహిద్దామన్నారు. కమిటీల ప్రకారం ఇచ్చిన బాధ్యతలను ప్రతి ఒక్కరూ సక్రమంగా నిర్వర్తించి సభ విజయానికి కృషి చేయాలన్నారు. మూడు పార్టీల పొత్తు, అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏం చేయబోతున్నామనేదానిపై సభా వేదిక ద్వారా పార్టీ అగ్రనేతలు ప్రజలకు వివరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూడు పార్టీల నేతలు, కమిటీల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### మోదీ రాక ఖరారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఖరారైంది. ఈ నెల 17న చిలకలూరిపేటలో జరిగే ఉమ్మడి బహిరంగ సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు తెదేపా-జన సేన-భాజపా ఏర్పాట్లు చేస్తున్నాయి. ప్రధాని మోదీ దీనికి హాజరు కానున్నారు. ఈ మేరకు తెదేపా అధినేత చంద్రబాబుకు ప్రధాని కార్యాలయం సమాచారం పంపింది. ఈ సభ ద్వారా ఒకే వేదికపైకి మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ రానున్నారు. పొత్తు తర్వాత నిర్వహిస్తున్న తొలి ఎన్నికల బహిరంగ సభ కావడంతో మూడు పార్టీలూ దీన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని భావిస్తున్నాయి. పెద్ద పార్టీగా తెదేపా ఎక్కువ బాధ్యత తీసుకుని, పెద్దఎత్తున విజయవంతం చేసేందుకు కార్యాచరణను రూపొందించింది.

చైతన్యరథం

# ఉద్యోగసంఘ నేత వెంకట్రామిరెడ్డిని సస్పెండ్ చేయాలి

## సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు



- ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడం చట్టవ్యతిరేకం
- జగన్ చూపించిన తప్పుడు దారిలోనే ఉద్యోగులు కూడా..
- అప్పుడే ప్రలోభాలు, తాయిలాల ఎర వేస్తున్న వైసీపీ నాయకులు
- మతం పేరుతో ఓట్లడుగుతున్న జగన్ మేనత్త
- జగన్ జమానాలో ఎన్నికల ప్రక్రియ అపహాస్యం

అమరావతి (చైతన్యరథం): యథారాజా తథాప్రజా అన్నట్లు అన్ని వ్యవస్థలను నాశనం చేసిన జగన్‌రెడ్డి చూపించిన తప్పుడుదారిలోనే కొంతమంది ప్రభుత్వ అధికారులు కూడా వెళ్తున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అధికార వైసీపీ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి జగన్ తరపున ఎన్నికల ప్రచారం చేస్తున్న సెక్రటేరియట్ ఉద్యోగ సంఘాల నాయకుడు వెంకట్రామిరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి పార్టీ కోసం ప్రచారం చేయడంలో వెంకట్రామిరెడ్డి బరితెగించి మరీ తిరుగుతున్నాడు. ఒక ప్రభుత్వ అధికారి పార్టీల తరపున ప్రచారం చేయడానికి వీలు లేదు. జగన్ రెడ్డి మరలా అధికారంలోకి రాకపోతే ఉద్యోగులకు చాలా ఇబ్బందులు ఉంటాయి, రావాల్సిన రాయితీలు రావని సచివాలయ ఉద్యోగులను వెంకట్రామిరెడ్డి భయపెడుతున్నాడు. ఇతను అధ్యక్షుడు అయినప్పటి నుంచి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేసిందేమీ లేదు. జీతాలు సక్రమంగా రాకపోయినా ఏ రోజు కూడా ఉద్యోగుల కోసం వెంకట్రామిరెడ్డి నోరెత్తలేదని వర్ల విమర్శించారు.

### సివిల్ కాండక్ట్ రూల్స్‌కు వ్యతిరేకంగా..

ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి, ప్రజల డబ్బు జీతంగా తీసుకుంటూ బహిరంగంగా వైకాపా తరపున ఎన్నికల ప్రచారం చేయడం సివిల్ కాండక్ట్ రూల్స్‌కు వ్యతిరేకం. కేవలం సచివాలయంలోనే కాకుండా ఊరూరా తిరుగుతూ గ్రామ సచివాలయాలు సందర్శించి జగన తరపున వెంకట్రామిరెడ్డి ఎన్నికల ప్రచారం చేస్తున్నాడు. గ్రామ, వార్డు కార్యదర్శులు జగన్ రెడ్డి కోసం ఎన్ని ఓట్లు రెడీ చేశారో ఏ రోజుకారోజు తనకు వివరాలు చెప్పాలని ఒత్తిడి చేస్తున్నాడు.

జగన్‌కు మద్దతిచ్చి మరలా ముఖ్యమంత్రిని చేయాలని ఒక ప్రభుత్వ ఉద్యోగి కోరటం చట్ట వ్యతిరేకం. ప్రభుత్వ ఉద్యోగిగా పనికి రాని వ్యక్తి వెంకట్రామిరెడ్డి. ఇటువంటి చట్ట వ్యతిరేక పనుల చేస్తున్న అతడిని తక్షణమే సస్పెండ్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ రాసినా చర్యలు తీసుకోలేదు. అందుకే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) మీనాను కలిసి వెంకట్రామిరెడ్డి మాట్లాడిన వీడియోతో సహా ఫిర్యాదు చేశాం. అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరాం. ఇప్పటికైనా మీనమేషాలు లెక్కించకుండా సచివాలయ ఉద్యోగ సంఘ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ని వెంటనే సస్పెండ్ చేసి విచారణకు ఆదేశించాలని చీఫ్ సెక్రటరీని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

### మత వైషమ్యాలను రెచ్చగొడుతున్న జగన్ మేనత్త...

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మేనత్త విమలా రెడ్డి అనే క్రైస్తవ మత బోధకురాలు ఊరూరా తిరిగి పాస్టర్లతో సమావేశమవుతోంది. పాస్టర్లకు బహుమతులు, డబ్బులు ఎర చూపి జగన్ రెడ్డికి ఓటు వేయాలని కోరుతోంది. విమలారెడ్డి అల్లూరు జిల్లా పాడేరులో సేవకుల సదస్సు పేరుతో పాస్టర్లతో సమావేశం నిర్వహించారు. జాన్ వెస్లీ, జాన్ సన్ లాంటి క్రిస్టియన్ పెద్దలు ఈ సమావేశానికి హాజరయ్యి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అనుకూలంగా మాట్లాడారు. సమావేశం తర్వాత ట్రాన్స్‌పోర్టు ఛార్జీల పేరుతో పాస్టర్లకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు, వారితో వచ్చిన సహాయకులకు రూ.500 లు నగదు పంచారు. రాజకీయాల కోసం మతాన్ని వాడటం ప్రజాస్వామ్యంలో మంచిది కాదు. ఇతర మతాల నుంచి క్రైస్తవ మతాన్ని కాపాడుకోవాలంటే జగన్ రెడ్డికి మాత్రమే ఓటు వేయాలని ఆమె ప్రచారం చేయడం చట్టరీత్యా నేరం. మతాల మధ్య విద్వేషాలు లేని మన రాష్ట్రంలో ఆమె పాస్టర్లతో మాట్లాడే మాటలు రెండు మతాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే రీతిలో ఉన్నాయి. మతాలను ఉపయోగించుకొని ఎన్నికల ప్రచారం చేయడం నేరం. పేపర్ క్లిప్పింగ్‌లు, రుజువులతో సహా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసి ఆమెపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరామని వర్ల తెలియజేశారు.

### ఎన్నికలకు నెల ముందే ఓటర్లకు ఎర...

ఎన్నికల సమయంలో కొంతమంది ఓటర్లకు బహుమతులు, డబ్బులు ఎర వేయడం చూసాం గానీ, జగన్ పార్టీ ఎన్నికలకు ముందే బాహాటంగా బహుమతులు,డబ్బు, ఓటర్లకిచ్చి ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నారు. వాలంటీర్లకు, అధికారులకు, సెక్రటేరియట్ ఉద్యోగులకు, ఓటర్లకు బహిరంగంగా బహుమతులు ఇస్తున్నారు. హోంమంత్రి తానేటి వనిత, మంత్రులు రోజా, జోగి రమేష్, ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, తిరపతి రావు, భాస్కర్‌రెడ్డి, వైఎస్ విమలారెడ్డి, తదితరులు ఎక్కడెక్కడ బహిరంగంగా బహు మతులు, డబ్బులు పంచారో, వాటి వివరాలతో సహా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశామని వర్ల తెలిపారు.

### అవకాశం ఉంటే డీజీపీ కూడా..

ఎన్నికల్లో ఎలాగైనా, ఎన్ని అక్రమాలు చేసైనా గెలవాలని వాలంటీర్లకు, అధికారులకు, ఓటర్లకు డబ్బులు, బహుమతులు బహిరంగంగా పంపిణీచేస్తున్నారు. కుక్కర్లు, మిక్సీలు, తదితర విలువైన వస్తువులు కుప్పలు కుప్పలుగా తెచ్చి పంపిణీ చేస్తుంటే పోలీసులు వాటిని అరికట్టాల్సింది పోయి కొన్నిచోట్ల పోలీసులే స్వయంగా పంపిణీ చేస్తున్నారు. అవకాశం లేదు కానీ, డీజీపీ కూడా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం చేసేవాడు. ఇలా పంపిణీ చేయడం తప్పని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారిని కోరినట్లు వర్ల రామయ్య తెలియజేశారు.

# శవ రాజకీయాలు జగన్‌కు అలవాటే

- గీతాంజలి మృతిపై వైసీపీ నీచ ప్రచారం
- ఆ రక్తపు మరకను టీడీపీ-జనసేనకు అంటించాలనుకోవటం దుర్మార్గం
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం): గీతాంజలి అనే మహిళ మృతిపై వైసీపీ మూక అబద్ధపు ప్రచారాలకు దిగిందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీరెడ్డి విమర్శించారు. ఫేక్ ప్రచారాలతో ప్రజలను జగన్ రెడ్డి మోసం చేస్తున్నారన్నారు. మంగళగిరి లోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీతాంజలి హత్యపై వైసీపీ నాయకులు శవ రాజకీయాలు చేస్తూ ఆరక్తపు మరకను టీడీపీ-జనసేనకు అంటించాలని చూడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అమాయకపు ప్రజలతో సంక్షేమ పథకాల గురించి అబద్ధపు ప్రచారాలు చేయిస్తున్నారు. ఈ నెల 7వ తారీఖున రైలు ప్రమాదానికి గురైన వైసీపీ కార్యకర్త గీతాంజలి హత్య వెనుక నిజాలను ఇప్పటి వరకు తెలుసుకోకపోవడంలో అంతర్యమేమిటి? పోలీసుల ఎఫ్ఐఆర్‌లో ఆమె మరణానికి కారణాలు తెలియదు అని క్లుప్తంగా రాసినా జగన్‌రెడ్డి నీలి మీడియాలో 'ఓ చెల్లెమ్మను చంపేశారు' అని పెద్ద అక్షరాలతో ముద్రించారు. టీడీపీ-జనసేన మద్దతు దారుల ట్రోలింగ్ వల్లే ఆత్మహత్య చేసుకుందని ప్రతి పక్షాలపై బురద చల్లడం సిగ్గుచేటు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జగన్‌రెడ్డి ఓడిపోతారనే భయంతో ఇలాంటి అబద్ధపు ప్రచారాలు చేయిస్తున్నారు. జగన్‌రెడ్డి ప్రచార పిచ్చిలో భాగంగా ఓ నిండు ప్రాణం బలైంది. గతంలో బాబాయి హత్య విషయంలో కూడా 'నారాసుర రక్త చరిత్ర' అని చంద్రబాబుకు రక్తపు మరకలు అంటించే ప్రయత్నం చేశారు. జగన్ రెడ్డి పాలనలో తల్లికీ, చెల్లికే రక్షణ లేకుండా పోయింది. పేద ప్రజలకు రక్షణ ఎలా కల్పిస్తారు. బాబాయి హత్య కేసులో సొంత కుటుంబ సభ్యుల వేళ్లన్నీ జగన్ రెడ్డి వైపే చూపిస్తున్నా ఇంకా కేసును అబద్ధాల చుట్టూ తిప్పాలని ప్రయత్నించడం దుర్మార్గం.గీతాంజలి మృతి వెనుకున్న నిజానిజాలు తెలుసుకుని దోషులకు శిక్ష విధించాలి. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా రాబోయే ఎన్నికల్లో ప్రజలు జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పి ఇంటికి పంపడం ఖాయమని జీవీ రెడ్డి స్పష్టం చేశారు.

## గాజువాక నుండి గుడివాడ అమర్నాథ్ వైసీపీ మరో జాబితా

అమరావతి,చైతన్యరథం: అధికార వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నియామకంలో ఇప్పటికీ మల్లగుల్లాలు పడుతోంది. ఇప్పటికే ఇన్‌ఛార్జ్‌ల నియామకానికి సంబంధించి కొన్ని జాబితాలను విడుదల చేసిన వైసీపీ ఇప్పుడు మళ్లీ మార్పులు చేపట్టింది. చిలకలూరిపేటకు గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడిని ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తూ తాజాగా నిర్ణయించింది. ఇంతకుముందు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మల్లెల రాజేష్‌ని ఉన్నపళంగా తొలగించింది.

టిక్కెట్ తన వద్ద నుంచి మంత్రి రజనీ డబ్బులు తీసుకుందని మల్లెల రాజేష్ బహిరంగంగానే విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. అలాగే.. మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను అనకాపల్లి అసెంబ్లీ స్థానం నుంచి గాజువాక అసెంబ్లీ స్థానానికి వైసీపీ బదిలీ చేసింది. అటు.. బీవీ రామయ్యను కర్నూలు పార్లమెంట్ ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించడంతో, కర్నూలు మేయర్‌గా సత్యనారాయణమ్మను ఎంపిక చేశారు. మరోవైపు.. వైసీపీకి వ్యతిరేకంగా జంగా కృష్ణమూర్తి గళం విప్పడంతో, ఆయన స్థానంలో ప్రభుత్వ విప్‌గా వరుదు కళ్యాణిని నియమించారు.

# నరసరావుపేటలో రెచ్చిపోయిన వైసీపీ కార్యకర్తలు

**టీడీపీ కార్యకర్తల పై రాళ్లు, సీసాలతో మూకుమ్మడిగా దాడి**

**అరవిందబాబుతో సహా కార్యకర్తలకు గాయాలు**





నర్సారావుపేట, చైతన్యరథం: నరసరావుపేట పట్టణంలో స్థానిక 05 వార్డ్ క్రిస్టియన్ పాలెంలో టీడీపీ నేతలపై వైసీపీ శ్రేణులు రెచ్చిపోయి దాడులకు తెగపడ్డారు. మంగళవారం సాయంత్రం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డా. చదలవాడ అరవిందబాబు, టీడీపీ కార్యకర్తలు వార్డులలో పర్యటిస్తున్న సమయంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులే లక్ష్యంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా రెచ్చిపోయి మూకుమ్మడిగా రాళ్ల,సీసాలతో దాడి చేశారు. ఈ దాడిలో టీడీపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన టీడీపీ కార్యకర్తలను, నాయకులను ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డా. చదలవాడ అరవింద బాబుకి స్వల్ప గాయాలయ్యాయి.

# జనం దృష్టి మళ్లించేందుకే..

## చంద్రబాబుపై తప్పుడు కేసులు



- సిద్ధం సభ తుస్సుమనడంతో దిక్కుతోచని స్థితిలో జగన్
- అందుకే అసైన్డ్ భూములపై సీఐడీ తప్పుడు కేసు
- దళితుల అసైన్డ్ భూములు దోచుకున్నది జగన్ కుటుంబమే
- ధ్వజమెత్తిన తెలుగురైతు అధ్యక్షుడు మర్రెడ్డి

అమరావతి (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబుపై ఆరోపణలు చేసేముందు నిప్పుకు చెదలు పట్టదనే విషయం జగన్‌రెడ్డి తెలుసుకోవాలని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతిని జగన్ సర్వనాశనం చేశాడన్నారు. సిద్ధం సభ విఫలం కావడంతో జగన్‌కు దిక్కుతోచడంలేదు. జగన్మోహన్‌రెడ్డి వైఫల్యాలు బయటపడినప్పుడు, వివేకా హత్యకేసులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చినప్పుడు ప్రజల దృష్టిని మళ్లించడానికి చంద్రబాబుపై జగన్ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తుంటాడు. టీడీపీ నాయకులపై దొంగ కేసులు పెడుతుంటాడు. రాజధాని అసైన్డ్ భూముల కేసులో చంద్రబాబు పేరు చేర్చడం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే. వైసీపీ ప్రభుత్వం రాజధాని అమరావతిపై బురదజల్లడం, అక్కసు వెళ్లగక్కడం నిరంతర ప్రక్రియగా పెట్టుకున్నట్లు ఉంది. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటూ చిలకపలుకులు పలికి ఐదేళ్లు గడుస్తున్నా ఒక్క ఆధారం చూపలేకపోయిన జగన్ రెడ్డి, నేడు ఎన్నికలు సమీపిస్తుండటంతో చంద్రబాబు నాయుడిపై అసైన్డ్‌భూముల కేసు పెట్టడం సిగ్గుచేటు. వైసీపీ నాయకుల దందాలు, అక్రమాలు బయటకు వచ్చిన ప్రతిసారీ వాటిని పక్కదారి పట్టించేందుకు సీఐడీని రంగంలోకి దింపుతారు. గతంలోనూ సీఐడీ విచారణ అంటూ నలుగురు వ్యక్తులకు అబద్దాలు చెప్పి సంతకాలు పెట్టించి కేసు పెట్టారు. చివరకు వారు..తమ భూములు ఎవరూ లాక్కోలేదని, భూముల వ్యవహారమని తెలిస్తే సంతకాలు పెట్టే వారం కాదని చెప్పారు. అయినా సిగ్గు, ఎగ్గూ లేకుండా మళ్లీ అసైన్డ్ భూముల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారని శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

### సెంటు పట్టా పేరుతో దోపిడీ

సెంటు పట్టా పేరుతో జగన్ తెచ్చిన జీవో నంబర్ 72 సంగతేంటి? సెంటు పట్టా పేరుతో 20 వేల ఎకరాలు బలవంతంగా లాక్కున్నది నిజం కాదా? ఇతర కారణాలతో రాష్ట్రంలోని 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు దోచుకున్నది వాస్తవం కాదా? విశాఖపట్నం, అనకాపల్లి డివిజన్లలో దళితులకు చెందిన 2,552 ఎకరాల అసైన్డ్ భూములను పోలీసులతో కొట్టించి బలవంతంగా లాక్కున్నారు. ఇడుపులపాయలో జగన్‌రెడ్డి కుటుంబం సుమారు 700 ఎకరాల అసైన్‌మెంట్ భూములను ఆక్రమించి ఎస్టేట్ కట్టుకుంది. పెనగలూరు ఎస్టేట్, సరస్వతీ సిమెంట్స్ కోసం సేకరించిన అసైన్డ్ భూముల్లో భారీ సౌధాలు నిర్మించుకున్నది జగన్ రెడ్డి కాదా? ముడుపులు దండుకునేందుకు జీ.ఓ 25 తెచ్చి సోలార్ ప్రాజెక్టులకు అసైన్‌మెంట్ భూములను కట్టబెట్టారు. వైఎస్ హయాంలో 104 సెజ్‌ల కోసం వేలాది ఎకరాల అసైన్‌మెంట్ భూములను లాక్కున్నారు. అసైన్డ్‌దారులైన దళితులను పట్టాదారులుగా మార్చి న్యాయం చేసింది చంద్రబాబైతే.. ఇళ్లపట్టాల పేరుతో దళితుల అసైన్డ్ భూములు కాజేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి. తమ భూమి గతంలో రూ.3 లక్షలు వుండేదని, అమరావతి రాజధాని ప్రకటించాక రూ.3 కోట్లకు వెళ్లిందని దళిత రైతులు చెప్తున్నారు. తమకు అవసరమైన వరకు అమ్ముకుని మిగతా భూములు తమ వద్దే ఉన్నాయని ఎస్సీలు చెప్తున్నా జగన్ రెడ్డి తన రాజకీయ స్వలాభం కోసం దళితుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నాడని శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

### అమరావతికి భూములిచ్చిన రైతులతో ఆడుకున్నాడు

రాజధాని అమరావతి కోసం భూములిచ్చిన రైతులకు 63,410 రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు చంద్రబాబు ఇచ్చారు. భూములు బెదిరించి కొనుగోలు చేస్తే కేటాయించిన ప్లాట్లలో దళితుల పేర్లు వుండవు కదా. జగన్‌కు దమ్ము, ధైర్యం ఉంటే రాజధానికి భూములిచ్చిన దళిత రైతుల పేర్లు సీఆర్డీఏ రికార్డుల్లో లేవని నిరూపించగలవా? దళిత రైతుల విజ్ఞప్తి మేరకే నాడు చంద్రబాబు నాయుడు జీవో నంబర్ 1 కి అనుబంధంగా 41 జీవో తెచ్చారు. రాజధానికి భూములిచ్చిన రైతులకు రిజిస్ట్రేషన్ భూములకు ఇచ్చినట్లుగానే అసైన్డ్ భూములకు కూడా పరిహారం అందించారు. అసైన్డ్ భూములకు సంబంధించి దళితులకు న్యాయం చేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడు. రాజధానికి భూములిచ్చిన రైతులకు పెన్షన్, వార్షిక కౌలు ఇవ్వకుండా రాజధానికి భూములిచ్చిన దళిత రైతులను జగన్‌రెడ్డి వేధిస్తున్నాడు. వారికి దక్కాల్సిన కౌలు, పెన్షన్ వెంటనే ఇవ్వాలి. ఎస్సీల నోట్లో మట్టికొట్టిన దౌర్భాగ్య ప్రభుత్వం వైసీపీది. నిత్యం దళితులను అవమానించే విధంగా పిచ్చి చేష్టలకు పాల్పడితే ఎస్సీల చేతుల్లో బడితపూజ తప్పదని శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

# జగన్‌రెడ్డి సంక్షేమ లెక్కలన్నీ అబద్ధాలే

- పథకాలు ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా ప్రచారం
- వచ్చిన పరిశ్రమలు, తెచ్చిన ఉద్యోగాలెన్ని
- ఆసరా పెద్ద టోకరా
- జగనే ఎందుకు కావాలంటే.. పుస్తకం మొత్తం అబద్ధాలే
- చర్చకు రావాలని వైసీపీ నేతలకు శ్యామ్‌చంద్ర శేషు సవాల్



అమరావతి(చైతన్యరథం): అబద్ధం, మోసం అనేవి జగన్ రెడ్డికి రెండు కళ్ళు.. చేసే ప్రతీ పనిలో మోసం, మాట్లాడే ప్రతీ మాటలో అబద్ధం ఉంటుందని తెలుగు దేశం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు విమర్శించారు. మంగళవారం నాడు మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయకార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్యామ్ చంద్ర మాట్లాడుతూ జగన్ చెప్పే అభివృద్ధి లెక్కలన్నీ అబద్ధాలేనన్నారు. గ్రాఫిక్స్ లేని సభలేదు. పరదాలేని పర్యటన లేదు. బూతులేని మాటలేదు. అప్పులేని మంగళవారం లేదు. జగన్‌పాలన ఎప్పుడు పోతుందని ఎదురు చూడని ఓటరు లేడు, ఆఖరికి పులివెందులకు కూడా పరదాలు కట్టుకొని పర్యటన చేయాల్సిన దుస్థితి జగన్ రెడ్డికి వచ్చిందని దుయ్యబట్టారు. "వాలంటీర్లు, స్థానిక వైకాపా నాయకులు కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే? అనే పుస్తకాన్ని జగన్‌రెడ్డి పంపిణీ చేయిస్తున్నాడు. ఆ పుస్తకంలో సంక్షేమం,పరిపాలన జగన్‌రెడ్డివల్లే సాధ్యమన్నట్లు పెద్ద పెద్ద రాతలు రాసుకొని మాట తప్పం, మడమ తిప్పం అని ప్రచురించారు. రాష్ట్రానికి జగన్‌రెడ్డి చేసిన అభి వృద్ధి, అమలు చేసిన హామీలు శూన్యం. ఈ పుస్తకంలో ప్రచురించినవన్నీ పచ్చి అబద్ధాలని శ్యామ్‌చంద్ర అన్నారు.

### రైతు భరోసాపై చర్చకు సిద్ధమా

2019 నుంచి ఇప్పటివరకు 18 పరిశ్రమలు, 9 వేల ఉద్యోగాలు వచ్చాయని సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా ప్రభుత్వమే ఇచ్చిన సమాచారం స్పష్టంగా చెబుతోంది. దీనికి జగన్‌రెడ్డి, కోడిగుడ్డు మంత్రి అమర్‌నాథ్, సకలశాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డితో అయినా, మరెవరితోనైనా చర్చించేందుకు మేము సిద్ధం. రూ.1000దాటిన వ్యాధుల చికిత్సకు ఆరోగ్యశ్రీ అమలు చేస్తున్నట్లు గొప్పగా చెప్పుకుంటున్నారు. వాస్తవంలో ఎక్కడా అమలు కావటం లేదు. ఈనెల 18 లోపు రావాల్సిన బకాయిలు చెల్లించకపోతే ఆరోగ్యశ్రీ చికిత్సలు నిలిపివేస్తామని నెట్‌వర్క్ ఆసుపత్రులు నోటీసులు ఇచ్చాయి. ఐదేళ్ళలో దాదాపు 10సార్లు వాళ్ళు నోటీసులు ఇచ్చారు.కానీ వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరోగ్యశ్రీపై ఇంత నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలో పులపాకల ప్రభాకర్ అనే దళిత వ్యక్తికి పొలం లేకుండా రైతు భరోసా ఇచ్చినట్లు వాలంటీరు పాంప్లెట్ ఇచ్చారు. అతనికి అసలు పొలమే లేదు, బ్యాంకులో డబ్బులు పడిందే లేదు. అయినా రైతు భరోసా సొమ్ము ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారు. 52 లక్షల మందికి రూ.31 వేల కోట్లు లబ్ధి చేకూర్చామని నిసిగ్గుగా చెప్పుకుంటున్నారు. రైతుల బతుకులతో ఆడుకుంటూ రైతులకు సంక్షేమాన్ని ఇస్తున్నామని అబద్ధం చెబుతున్నారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే, మీరు చెప్తున్న లెక్కల్లో బొక్కలు ఏమి లేవనుకుంటే చర్చకు సిద్ధమా అని శ్యామ్‌చంద్ర సవాల్ విసిరారు.

### పథకాలు ఇవ్వకుండానే..

రాజమౌళి సినిమాలో గ్రాఫిక్స్‌లాగా బహిరంగ సభల్లో గ్రీన్ మ్యాట్ వేసి జనం లేకపోయినా ఉన్నట్లుగా ప్రజలను మభ్య పెడుతున్నారు. పట్టుమని లక్ష ఇళ్లు కట్టామని నిరూపిస్తే ఏం చెప్పినా చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఎందుకూ పనికి రాని పట్టాలు ఇచ్చి మోసం చేశారు. ఒక్క మా ఇంటిలోనే ఒక్క రూపాయి ఇవ్వకుండానే రూ.25,365 ఇచ్చినట్లు చెబుతున్నారు. నాకుమారుడు ఎల్‌కేజీ చదువుతున్నాడు. అసలు అమ్మ ఒడికి నా కుమారుడికి అర్హతలేదు. కానీ మాకు జగనన్న విద్యాదీవెన కింద రూ.7,500 ఇచ్చామని వాలంటీర్ చెబుతున్నాడు.ఆడబ్బులు ఎవరు తిన్నారు? వాలంటీరు సమాధానం చెప్పలేదు. దీనిపై సమాధానం చెప్పే బాధ్యత జగన్ రెడ్డిపై ఉంది. నా భార్య ఎక్కడా డ్వాక్రా సంఘంలో లేదు. కానీ వైఎస్ఆర్ సున్నా వడ్డీ కింద రూ. 1,574 ఇచ్చినట్లు ఉంది. వైఎస్ఆర్ ఆసరా కింద రూ.16,292 ఇచ్చినట్లు వాలంటీర్ ఇచ్చిన పాంప్లెట్‌లో ఉంది. ఆసరా లేదు బాసరా లేదు అదో పెద్ద టోకరా అని మొదటి నుంచి మేము చెబుతూనే ఉన్నాం. చంద్రబాబు పాలనలో ఆయన పాలసీల ద్వారా వచ్చిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్‌ని సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారు. నిరుద్యోగిత రేటును పెంచేశారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా గంజాయి, డ్రగ్స్‌లకు యువతను బానిసలుగా చేశారు. అయినా నాకు ఒక కల ఉందని ఫ్లెక్సీలు వేసుకుంటున్నాడు. మోసం చేసి ప్రజలను ముంచేయడమే జగన్‌రెడ్డి కల.రాష్ట్రాన్ని నాశనం చేసింది సరిపోక ఇంకా కల ఉందంటున్నాడని శ్యామ్‌చంద్ర దుయ్యబట్టారు.

### డబ్బంతా ఎటువెళ్లింది?

ఐదేళ్ళలో జగన్‌రెడ్డి రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు పెట్టాడు. రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పు చేశాడు. ఇందులో 2.62లక్షల కోట్లు సంక్షేమం ఇచ్చానంటున్నారు. మిగిలిన రూ.లక్షల కోట్లు ఎవరు మింగేశారు. రోడ్లు వేయలేదు, భారీ నిర్మాణాలు లేవు, కార్పొరేషన్లలో నిధులులేవు, కానీ లక్షల కోట్లు ఏమయ్యాయో తెలియదు. ఈ డబ్బులు నలుగురు పెద్ద రెడ్ల జేబుల్లోకి వెళ్ళాయి. మీరు చేస్తున్న పచ్చి మోసాలపై చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. మీరు నమ్మే ఏ చర్చి వద్దకు చర్చకు రమ్మన్నా నేను వస్తాను. మీరు సిద్ధమా అని శ్యామ్‌చంద్ర శేషు సవాల్ విసిరారు.

### గీతాంజలి మృతిపై

# వైసీపీ అసత్య ప్రచారం

- 7న ప్రమాదం జరిగితే పట్టించుకోలేదు
- ఆమె చనిపోగానే శవరాజకీయం మెదలెట్టారు
- వైసీపీకి బుద్ధిచెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శ



అమరావతి: తెనాలిలో గీతాంజలి అనే మహిళ మృతిపై వైసీపీ అత్యంత దుర్మార్గంగా అసత్య ప్రచారం చేస్తోందని టీడీపీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ధ్వజమెత్తారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో సజ్జా అజయ్ ట్రోల్ చేయటం వల్లే గీతాంజలి మృతి చెందిందన్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా సౌమ్య తీవ్రంగా ఖండించారు. రైలు ప్రమాదం వల్లే గీతాంజలి చనిపోయిందని తొలుత ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు మళ్లీ ఆత్మహత్యగా ఎందుకు తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు? గీతాంజలి రైలు ప్రమాదంలో గాయపడింది ఈనెల 7 వ తేదీ. సజ్జా అజయ్ వీడియో మాట్లాడింది 10వ తేదీన. గీతాంజలి నిజంగా ఆత్మహత్య చేసుకుంటే 4 రోజులుగా కేసు ఎందుకు నమోదు చేయలేదు? 7వ తేదీ ప్రమాదం జరిగితే ఇన్ని రోజులు పట్టించుకోని వైసీపీ నేతలు ఆమె చనిపోగానే శవ రాజకీయం మొదలెట్టారు. సొంత బాబాయిని చంపి గుండెపోటు, నారా వారి రక్త చరిత్ర అంటూ కథలు అల్లిన జగన్ రెడ్డికి, వైసీపీ నేతలకు సామాన్య ప్రజల మృతిపై కట్టు కథలు అల్లి ప్రతిపక్ష పార్టీలపై బురద చల్లటం ఓ లెక్కా. శవ రాజకీయాలు చేస్తున్న వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సౌమ్య స్పష్టం చేశారు.

## టూకీగా..

### మాజీ మంత్రి నారాయణ అల్లుడు పునీత్‌కు ఊరట

అమరావతి: బస్సులు కొనుగోలు చేసి జీఎస్టీ చెల్లించలేదంటూ నమోదైన కేసులో టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి నారాయణ అల్లుడు పునీత్ కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. బస్సులు కొనుగోలు చేసి జీఎస్టీ చెల్లించలేదన్న ఆరోపణలతో పునీత్‌పై కేసు నమోదైంది. దీనిపై పునీత్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. పునీత్ ఇన్‌స్పైర్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ పేరిట బస్సులు కొనుగోలు చేశారు. అయితే ఆ బస్సులకు జీఎస్టీ చెల్లించలేదంటూ సంబంధిత అధికారుల ఫిర్యాదు మేరకు నెల్లూరు బాలాజీ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలంటూ పునీత్ ఏపీ హైకోర్టులో పిటిషన్ వేయగా, ఆ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది.పునీత్‌ను అరెస్ట్ చేయవద్దని, తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. కేసు దర్యాప్తును కొనసాగించుకోవచ్చని సూచించింది.

### ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు

అమరావతి: ఇద్దరు ఎమ్మెల్సీలపై శాసన మండలి ఛైర్మన్ మోషేన్ రాజు అనర్హత వేటు వేశారు. జనసేనలో చేరిన వంశీకృష్ణ యాదవ్, టీడీపీలో చేరిన సీ రామచంద్రయ్యలపై ఆయన చర్యలు తీసుకున్నారు. వీరిద్దరూ వైసీపీ తరపున ఎమ్మెల్సీలుగా గెలుపొందారు. అయితే ఇటీవల ఇద్దరూ వైసీపీకి గుడ్ బై చెప్పి పార్టీలు మారారు. దీంతో, వీరిపై చర్యలు తీసుకోవాలంటూ శాసనమండలి ఛైర్మన్ కు, మండలి కార్యదర్శికి మండలిలో చీఫ్ విప్ మేరిగ మురళీధర్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పార్టీ ఫిరాయింపులపై సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం ఇద్దరి సభ్యత్వాలపై మండలి ఛైర్మన్ అనర్హత వేటు వేశారు.

### 18 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపేస్తాం

- ప్రభుత్వానికి నెట్‌వర్క్ ఆసుపత్రుల నోటీసు
- ఇచ్చిన హామీలు అమలు చేయడంలేదని అసంతృప్తి
- రూ.850 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని వెల్లడి



అమరావతి: ఈ నెల 18 నుండి ఆరోగ్యశ్రీ వైద్యసేవలు నిలిపివేస్తామని నెట్‌వర్క్ ఆసుపత్రులు హెచ్చరించాయి. ఈ మేరకు ప్రభుత్వానికి నోటీసు ఇచ్చాయి. ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఇప్పటికే మూడు పర్యాయాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని నెట్‌వర్క్ ఆసుపత్రుల కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం నుంచి ఇంకా రూ.850కోట్ల మేర బకాయిలు రావాల్సి ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో మార్చి 18 నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తున్నామని ఆసుపత్రుల ట్రస్టు యాజమాన్య కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. దీనిపై ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆసుపత్రుల కమిటీ డిమాండ్ చేసింది.

# రాజకీయాల్లో యుద్ధమే ఉంటుంది

- జనసేనాని పవన్ స్పష్టీకరణ
- జనసేనలో చేరిన పులపర్తి ఆంజనేయులు
- పార్టీలోకి ఆహ్వానించిన పవన్ కల్యాణ్



అమరావతి: రాజకీయాల్లో యుద్ధం చేయడం మాత్రమే తనకు తెలుసని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. 2019 ఎన్నికల సమయంలో తాను ప్రచారం చేస్తుంటే కొందరు నేతలు వచ్చి.. వారిని తిట్టొద్దు, వీరిని తిట్టొద్దు, వాళ్లు నా బంధువులు అని అడ్డుకున్నారని వెల్లడించారు. రాజకీయాలు అన్న తర్వాత బంధుత్వాలేవీ ఉండవని...నా వర్గమా, ప్రత్యర్థి వర్గమా అని మాత్రమే చూడాల్సి ఉంటుందని పవన్ అభిప్రాయపడ్డారు. అయితే, తనను అడ్డుకున్న నేతలు ఇప్పుడు పార్టీలో లేరని అన్నారు. భీమవరం మాజీ శాసనసభ్యుడు పులపర్తి ఆంజనేయులు మంగళవారం జనసేన పార్టీలో చేరిన సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పొత్తులో భాగంగా తాము కొన్ని సీట్లలోనే పోటీ చేస్తున్నామని, దాంతో చాలామంది ఇంత తక్కువ సీట్లలో పోటీ చేస్తున్నారా అంటున్నారని పవన్ వెల్లడించారు. 2019 ఎన్నికల్లో కనీసం తన ఒక్కడ్ని గెలిపించినా, మరిన్ని సీట్లు డిమాండ్ చేయగల స్థితిలో ఉండే వాళ్లమని, ఇప్పుడిలా తక్కువ సీట్లలో పోటీ చేయాల్సిన పరిస్థితి ఉండేది కాదని వివరించారు. గతంలో చేసిన తప్పులు మనల్ని వెంటాడతాయని, దానికి పరిహారం ఇది అని తెలిపారు. అయితే, 2019లో ఓడిన వ్యక్తి ఇవాళ అసాధ్యమనుకున్న పొత్తును సాధ్యం చేయడంలో కీలకపాత్ర పోషించాడని తన గురించి చెప్పుకున్నారు. ప్రజలు తనకు ఇచ్చిన ప్రేమ, బలం వల్లనే ఇది సాధ్యమైందని పవన్ వినమ్రంగా తెలిపారు.

### ఇద్దరినీ తరిమేయాలి

భీమవరం సంపన్నులు నివసించే నగరం. కానీ ఇప్పుడా నగరం ఒక వీధి రౌడీ కబంధ హస్తాల్లో చిక్కుకుంది. ఆ వ్యక్తి చాలామంది నేతలకు బంధువు. ఎవరైనా సరే, తప్పు చేస్తున్నప్పుడు అడ్డుకోవాలి కదా! ఎందుకు అతడ్ని అడ్డుకోవడంలేదు. జగన్ ను రాష్ట్రం నుంచి, గ్రంధి శ్రీనివాస్‌ను భీమవరం నుంచి తరిమేయాలి. ఒక వీధి రౌడీని గెలిపిస్తే... రోడ్డు పక్కన సోడా బండ్లు పెట్టుకునే వారిని కూడా బెదిరించే స్థాయికి వచ్చాడు. భీమవరం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అతడు కాపు వర్గానికి చెందినవాడైతే అయ్యుండొచ్చు... సరైన వ్యక్తి కాకపోతే అతడిని ఓడించాల్సిందేనని పవన్ స్పష్టం చేశారు.

### సిద్ధం అంటున్న జగన్‌కు యుద్ధం ఇస్తాం

జగన్ సిద్ధం.. సిద్ధం అంటున్నాడు. ఆయనకు యుద్ధం ఇస్తాం. యుద్ధం తాలూకు అంతిమ లక్ష్యం ప్రభుత్వ మార్పు. వచ్చే ఎన్నికల్లో భీమవరం జలగ సహా జగన్ తాలూకు జలగలను తీసిపారేస్తాం. ఈసారి ఎన్నికల్లో కూటమి గెలవాలి. నేను తక్కువ సీట్లు తీసుకున్నాను అనుకోవద్దు. 175 స్థానాల్లో పోటీ చేస్తున్నవారందరూ మనవాళ్లే అనుకోండి... జనసేన, టీడీపీ, బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పవన్ పిలుపు ఇచ్చారు

### నేను భీమవరంలో స్థలం కొనుక్కుంటాను

భీమవరంలో ఎంతో మంది సంపన్నులు ఉన్నారు. కానీ ఒక వీధి రౌడీకి భయపడుతున్నారు. భీమవరంలో నాకు స్థలం అమ్మడానికి వచ్చిన వ్యక్తిని బెదిరించారు. నాకే స్థలం ఇవ్వడానికి భయపడుతున్నారంటే, అక్కడ రౌడీయిజం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. భీమవరంలో జనసేన పార్టీకి స్థలం చూడమని పులపర్తి ఆంజనేయులుని కోరుతున్నాను. నేను స్థలం కొనుక్కుని పార్టీ ఆఫీసు ఏర్పాటు చేస్తాను. నివాసం కూడా ఉంటాను. ఈసారి భీమవరం సీట్ ను జనసేన పార్టీ కొట్టి తీరాల్సిందే. అవతలి వాళ్లు ఎన్ని కోట్లయినా కుమ్మరించనీ... భీమవరంలో జనసేన జెండా ఎగరాలి. 2019లో పులపర్తి ప్రత్యర్థి పార్టీలో ఉన్నారు. ఆయన వేరే పార్టీలో ఉన్నప్పటికీ భీమవరంలో నేను ఓడిపోగానే నాకంటే ఆయనే ఎక్కువగా బాధపడ్డారు. మీరు పోటీ చేస్తారని ముందే తెలిసి ఉంటే నేను బరిలోకే దిగేవాడ్ని కాదని ఆయన చెప్పారు. ఎన్నికల వ్యూహం నాకు వదిలేయండి... నేను చూసుకుంటాను. వాళ్లు వ్యూహం సినిమా మాత్రమే తీస్తారు... నేను వ్యూహం రూపొందించగలను. నా వ్యూహం రాష్ట్రంపై, దేశంపై ఉంటుందని పవన్ అన్నారు.

## హర్యానా నూతన సీఎంగా నాయబ్ సింగ్ సైనీ

### - లోక్‌సభ ఎన్నికల బరిలోకి ఖట్టర్

చండీగఢ్: హరియాణాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా ఎంపీ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నాయబ్ సింగ్ సైనీ ప్రమాణస్వీకారం చేశారు. ప్రస్తుతం సైనీ కురుక్షేత్ర ఎంపీగా ఉన్నారు. అంతకు ముందు ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ పదవికి రాజీనామా చేశారు. రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దీంతో కొత్త ముఖ్యమంత్రి ఎవరనే దానిపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ క్రమంలోనే పలువురు నేతల పేర్లు తెరపైకి రాగా... చివరకు నాయబ్ సైనీ వైపు భాజపా అధిష్టానం మొగ్గుచూపింది. ఈయన ఖట్టర్‌కు అత్యంత సన్నిహితుడు. ఓబీసీ వర్గానికి చెందిన సైనీ 1998లో భాజపాలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. పార్టీలో పలు పదవులు చేపట్టారు.

2014లో నారాయణ్‌గఢ్ నుంచి ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2016లో రాష్ట్ర మంత్రి బాధ్యతలు చేపట్టారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కురుక్షేత్ర స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిపై ఏకంగా 3.83 లక్షల మెజార్టీతో విజయం సాధించారు. గతేడాది అక్టోబరులో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. హరియాణా ఓబీసీల్లో సైనీల జనాభా దాదాపు 8 శాతం. కురుక్షేత్ర, హిస్సార్, అంబాలా, రేవాడీ జిల్లాల్లో వీరి ప్రాబల్యం ఎక్కువ. ఈ క్రమంలోనే వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నాయబ్‌కు రాష్ట్ర పగ్గాలు అప్పగించినట్లు తెలుస్తోంది. అంతకుముందు చేసిన సంగతి తెలిసిందే.

సంకీర్ణ ప్రభుత్వంలోని మిత్ర పక్షం జేజేపీతో విభేదాలు తలెత్తడం వల్లే సీఎం పదవికి ఖట్టర్ రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆయన బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. కర్నాల్ ఎంపీ స్థానం నుంచి ఖట్టర్ పోటీ చేసే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## మంత్రి రజని రూ.6.5 కోట్లు తీసుకుంది

- సజ్జలకు చెబితే రూ.3 కోట్లు వెనక్కి ఇప్పించారు
- మిగతా డబ్బు ఇవ్వకుండా మంత్రి రజని మోసం చేసింది
- చిలకలూరిపేట వైసీపీ సమన్వయకర్త రాజేష్‌నాయుడు ఆరోపణ

చిలకలూరిపేట: మంత్రి విడదల రజని తన దగ్గర డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వకుండా మోసం చేసిందని పల్నాడు జిల్లా చిలకలూరిపేట వైసీపీ సమన్వయకర్త మల్లెల రాజేశ్ నాయుడు ఆరోపించారు. మంత్రి రజని తన నుంచి రూ.6.5 కోట్లు తీసుకున్నారని రాజేశ్ వెల్లడించారు. ఈ విషయం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి చెబితే కేవలం రూ.3 కోట్లు వెనక్కి ఇప్పించారన్నారు. మిగతా డబ్బులు అడిగితే, "వదిలేయండయ్యా" అని సజ్జల చెప్పారని వివరించారు. మిగతా డబ్బులు ఇవ్వకుండా మంత్రి రజని మోసం చేశారని రాజేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రజనికి సత్తా ఉంటే చిలకలూరిపేటలో పోటీ చేయాలని సవాల్ విసిరారు. చిలకలూరిపేటలో బయటికి వారికి టికెట్ ఇస్తే ఊరుకునేది లేదని రాజేశ్ అధిష్ఠానానికి హెచ్చరికలు చేశారు. కాగా రాజేష్‌నాయుడు మంగళవారం ఉదయం ఈ ఆరోపణలు చేయగా, సాయంత్రానికే చిలకలూరిపేట వైసీపీ సమన్వయకర్తగా అయనను మార్చేయటం గమనార్హం.

## ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ..

అమరావతి: స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని భావించే మహిళల కోసం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఒక ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభించింది. నిజం గెలవాలి యాత్రలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో, మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంలో,మహిళల స్వయం ఉపాధి కోసం ఇచ్చిన హామీ, ఇప్పుడు కార్యరూపం దాల్చింది. కుప్పంలో మహిళలు స్వయంఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్కిల్ డెవలప్మెంట్ కింద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించింది.

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభి వృద్ధి సాధించడానికి కుట్టు మిషన్లు ఎంతో దోహదపడతాయి. మహిళలకు ఆర్థిక భరోసానిస్తూ అనేక రంగాలలో సేవలనందించడానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఎప్పుడూ ముందు ఉంటుంది. అనుభవజ్ఞులైన ట్రైనర్లతో శిక్షణ ఇస్తారు. ఆసక్తి గల మహిళలు కింది చిరునామాలో సంప్రదించవచ్చు. గంగమ్మ గుడి ఎదురుగా, శ్రీశక్తి స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం, నేతాజీ రోడ్, కుప్పంటౌన్, చిత్తూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వివరాల కోసం సంప్రదించాల్సిన నెంబర్: 9100433386

### జగన్ నుంచి ప్రాణ హాని ఉందంటూ..

#### రక్షణ కోసం సీబీఐ కోర్టులో దస్తగిరి పిటిషన్

హైదరాబాద్: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి సీబీఐ కోర్టులో ప్రొటెక్షన్ పిటిషన్ దాఖలు చేశాడు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించేలా ఆదేశించాలని అందులో పేర్కొన్నారు. తన కుటుంబానికి ఏపీ సీఎం జగన్, ఆయన భార్య భారతి, ఎంపీ అవినాశ్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, అయన కుమారుడు చైతన్య రెడ్డి నుంచి ప్రాణహాని ఉందని పిటిషన్ దాఖలు చేశాడు. సీబీఐ తన కుటుంబానికి రక్షణ కల్పించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరాడు. మరోవైపు ఎంపీ అవినాశ్ బెయిల్ రద్దు చేయాలని దస్తగిరి హైకోర్టులో పిటిషన్ వేశాడు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### విజ్ఞతే విజేత

# జగన్.. ఓ బ్లఫ్‌మాస్టర్!

మద్యపాన నిషేధం చేసి ఎన్నికల్లో ఓట్లు అడుగుతామన్నారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. ఏడాదికి 5 లక్షల చొప్పున ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామన్నారు. కేంద్రం మెడలువంచి ప్రత్యేక హోదా తెస్తామన్నారు. అమరావతిని కొనసాగిస్తామన్నారు. 2.3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ ఏటా జాబ్ కేలండర్, మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. పన్నులు, ఛార్జీలు పెంచబోమన్నారు. ఇద్దరు పిల్లలకు అమ్మఒడి అన్నారు. మూడేళ్లలో కడప స్టీల్ ప్లాంట్ నిర్మిస్తామన్నారు. ఇలా ప్రతి ఎన్నికల హామీని తుంగలో తొక్కారు. పైగా 99శాతం హామీలు అమలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. తెచ్చిన అప్పులన్నీ ఎవరి జేబుల్లోకి వెళ్లాయో చెప్పగలరా లేదా?



-మన్నవ సుబ్బారావు

## మాటకు మాట



జగన్ ప్రభుత్వంలో 14వేల కోట్లతో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చాం: ఎంపీ కేశినేని



బహిరంగ సభ ఫోటోలను మార్ఫింగ్ చేసి, వాటిని మార్ఫింగ్ చేసి మీడియాలో ప్రచురించారు. జగన్‌రెడ్డికి ఇంత కర్మ ఏమిటని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. బాపట్ల సిద్ధం సభకు పెద్దఎత్తున జనాన్ని తరలించారు. బ్లూ కలర్ షర్టులు వేసి, గ్రీన్ మ్యాట్ పరిచి మనుషులను మానేజ్ చేశారు. వాస్తవాలు వెలుగుచూడకుండా సభా ప్రాంగణమంతా జామర్లు పెట్టారు. భారీగా జనం తరలివచ్చినట్లు చూపించడానికి ఇంత కసరత్తు చేశారు. ప్రజలను తరలించడానికి డబ్బులు, మద్యం, బిర్యానీ పంచినా పెద్దగా స్పందన లేకపోయింది. ముందు 100 ఎకరాల్లో సభను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తర్వాత 50 ఎకరాలకు కుదించారు.

# వైసీపీ పాలనలో కుంటుపడిన అభివృద్ధి

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : అతిథి గజపతిరాజు

విజయనగరం (చైతన్యరథం): వైసీపీ పాలనలో విజయనగరం అభివృద్ధి కుంటుపడిందని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని నియోజకవర్గ టీడీపీ నేత పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు వ్యాఖ్యానించారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశం చేశారని అన్నారు. మంగళవారం ఉదయం అలకానంద కాలనీలో ఉదయం మార్నింగ్ వాకర్స్ క్లబ్ మెంబర్స్‌తో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన గురించి వారికి వివరించారు. గత టీడీపీ ప్రభుత్వానికి నేటి వైసీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను గమనించాలని కోరారు. రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కిపోయిందని, రాష్ట్రంలో అరాచక తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పేదవాడికి లబ్ధి కలిగించే సూపర్‌సిక్స్ పథకాలను అందిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లలకు జీతాలు సరిగ్గా అందటం లేదని, వారికి సరైన గౌరవం ఇవ్వడం లేదని అన్నారు. గత టీడీపీ పాలనలో రాష్ట్రం, విజయనగరం అభివృద్ధి పనులు బాగా జరిగాయని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీడీపీతోనే ఎస్సీలకు న్యాయం

- ఇంటింటి ప్రచారం చేపట్టిన టీడీపీ నేతలు



విజయనగరం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీలు అనేక విధాలుగా మోసపోయారని, సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించి దోచుకున్న గజ దొంగ జగన్ అని నియోజకవర్గ టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. మం గళవారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పూసపాటి అదితి విజ యలక్ష్మి గజపతిరాజు సూచన మేరకు టీడీపీ నేతలు ఆయా గ్రామాల్లో "జయహో ఎస్సీ" కార్యక్రమం నిర్వహించారు. స్థానిక 12వ డివిజన్‌లోని అశోక్ నగర్‌లో పర్యటించారు. ఈమేరకు టీడీపీ విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనలో ఎస్సీ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దళితులకు అందించిన పథకాలను వివరిస్తూ, దళితులకు రక్షణ, ఆర్థిక, సామాజికాభివృద్ధి కల్పించాలంటే తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీలకు మద్దతుగా దళితులందరు నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ పట్టణ నాయకులు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మామిడి రవిశంకర్, నియోజకవర్గ అధ్యక్షులు కందువా ప్రకాష్, పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శంకర్రావు, దేవరపల్లి రామ్ పైడి, శేఖర్, గుంప ఆనంద్ తెలుగుయువత నాయకులు గోలగానసురేంద్ర, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను ఇంటికే పరిమితం చేయాలి : శత్రుచర్ల



కురుపాం (చైతన్యరథం): టీడీపీ నియోజకవర్గ టీడీపీ నతే శత్రుచర్ల విజయరామరాజు ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు మంగళవారం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయరామరాజు మాట్లాడుతూ... వైసీపీ పని అయిపోయిందని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. జగన్‌పై ప్రజల్లో రోజు రోజుకు నమ్మకం పోతుందని, కాబట్టే ఆపార్టీని వీడి టీడీపీలో చేరుతున్నారని అన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, ప్రజలపై భారాలు మోపి దోచుకుంటున్నారని అన్నారు. దోచుకున్న డబ్బుతో సిద్ధం పేరుతో వందల కోట్లు ఖర్చు పెట్టి సభలు నిర్వహిస్తున్న జగన్... ప్రజలకు ఎన్ని తాయిళాలు ఇచ్చిన జగన్ మీటింగులకు జనం రావడం లేదన్నారు. 2024 ఎన్నికల అనంతరం జగన్ ఇంటికే పరిమితం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆమదాలవలస (చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క రూ కృషిచేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ కోరారు. సోమవారం వంజంగి మాజీ సర్పంచ్ ఎండ అప్పల నాయుడు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 40 దళిత కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసకర పాలనతో దళిత వర్గాలను అన్ని విధాలుగా అణగదొక్కిన జగన్ దళిత ద్రోహి అన్నారు. వైసీపీ నాయకులు కళ్యాణ్ రాము, చింతాడ గణేష్, అలమండ తాతారావు, దవళ గణపతిరావు, కొన్ని సోములు, ముక్కు నారాయణ తదితరులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రతి ఇంటికీ తెలియజేయాలన్నారు. జగన్‌రెడ్డి అరాచకాలు సృష్టించి ఎన్నికలు నిర్వహణకు సిద్ధమవుతున్నారని, వాటిని అధిగమించి పార్టీని గెలిపించాలన్నారు

# జగన్ దళిత ద్రోహి మండిపడ్డ కూనరవికుమార్



# వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి బుద్ధ నాగజగదీశ్వరరావు



అనకాపల్లి (చైతన్యరథం): టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీశ్వరారవు మాట్లాడుతూ... వైసీపీ పాలనలో అన్ని రంగాలు కుదేలయ్యాయని ఆరోపించారు. నాయకులెవరూ భేషిజాలకు పోవద్దని, అనకాపల్లిలో ఉమ్మడి అభ్యర్ధి గెలుపు కోసం మూడు పార్టీల శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని కోరారు. పీలా గోవింద మాట్లాడుతూ... రాష్ట్రంలో భావితరాల బాగు కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడాల్సి వచ్చిందన్నారు. చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రి చేయాలన్నదే అందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి జరగాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడాల్సిన అవశ్యకత ఎంతైనా వుందని అనకాపల్లి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనవల్ల అభివృద్ధి కుంటుపడిందని, అందువల్ల రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయులకు 43% ఫిట్మెంట్ ఇచ్చిన ఘనత టీడీపీది

- బ్రాందీ షాపుల వద్ద టీచర్లకు డ్యూటీలు వేయటం దుర్మార్గపు చర్య
- ప్రభుత్వంపై టీడీపీ నేతల మండిపాటు

వినుకొండ (చైతన్యరథం): భవితరాలకు ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులను అగౌరవ పరుస్తూ కరోనా సమయంలో బ్రాందీ షాపుల వద్ద వైసిపి ప్రభుత్వం డ్యూటీలు వేయటం ఎంతో బాధాకరమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో గంగినేని కళ్యాణ మండపం నందు మంగళవారం ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం డొడిగ గురవయ్య మాస్టారు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. ఉపాధ్యాయులకు 43% అత్యధిక ఫిట్మెంట్ ఇచ్చి ఆదుకుంది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. టీడీపీ జనసేన బిజెపి సంయుక్తంగా అధికారంలోకి రాగానే ఉద్యోగులు ఉపాధ్యాయులు స్వేచ్ఛగా విధులు నిర్వహించుకునే వాతావరణం కల్పిస్తుందని అన్నారు. ఉద్యోగులు ఉపాధ్యాయుల వేతనాలు సకాలంలో చెల్లించలేని దివాలా కోడ్ ప్రభుత్వమని, వారిని రకరకాల సాగుతో జగన్ రెడ్డి ప్రభుత్వం వేధింపులకు గురి చేయటం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో చైతన్యాన్ని నింపి ప్రభావితం చేయగలిగే శక్తి ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గం లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అత్యధికంగా పాల్గొన్నారు.



# దళితులు - జగన్‌కు మధ్యే ఈసారి ఎన్నికలు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తెలుగుదేశం-జనసేన దళిత శంఖారావం కార్యక్రమం రాజమహేంద్రవరంలో మంగళవారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో దళితులంతా, జగన్‌కు ఓట్లతోనే బుద్ధి చెప్పాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు పిలుపునిచ్చారు. టీడీపీ సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించన దళిత శంఖారావం సభలో నేతలు మాట్లాడారు. దళితుల్ని చంపిన వ్యక్తులను వెంటేసుకొని తిరుగుతున్న వ్యక్తి జగన్ అని టీడీపీ నేత మహాసేన రాజేష్ మండిపడ్డారు. ఈసారి ఎన్నికలు దళితులు, జగన్ మధ్య జరుగుతున్నాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో దళితులు అధిక మెజారిటీతో టీడీపీ-జనసేన కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని మాహాసేన రాజేష్ పిలుపునిచ్చారు. సీఎం జగన్ గత ఎన్నికల్లో ఎస్సీ ఓట్లతోట్ల గద్దె ఎక్కారని, ఆయన క్రిస్టియన్ కాదు హిందువు కాదు, ఫక్తు రాజకీయ నాయకుడు అని మాజీమంత్రి కే.ఎస్ జవహర్ వ్యాఖ్యానించారు. దళితుల అండతో జగన్ అధికారంలోకి వచ్చారు, కానీ, సీఎం జగన్ పాలనలోనే దళితులకు తీవ్ర అన్యాయం జరిగింది. మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా, వాటి వల్ల ప్రయోజనం లేదన్నారు. కత్తులు, కర్రలతో కాకుండా మనం వేసే ఓటు మాత్రమే రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. మాట తప్పి మడమ తిప్పిన వ్యక్తి జగన్, రూ.35 వేల కోట్లు దారి మళ్లిం చారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఓడించండి!

- స్థానిక ప్రజాప్రతినిధులకు ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి పిలుపు
- తమ డిమాండ్లు పరిష్కరించాలని కడపలో ఆందోళనకు దిగిన సర్పంచులు



కడప (చైతన్యరథం): పంచాయతీలకు చెందాల్సిన నిధులను ముఖ్యమంత్రి దొంగతనంగా దొడ్డిదారిన దొంగలించాడని, జగన్ చర్యల మూలంగా రాష్ట్రంలోని సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వై.వి.బి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థలకు చెందిన దారిమళ్లించిన జగన్‌ను వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని డిమాండ్ చేశారు. మంగళవారం సర్పంచ్ల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులతో కలిసి కడప పట్టణంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట "ధర్నా" నిర్వహించారు. అనంతరము జిల్లా కలెక్టర్‌ను కలిసి సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలపై 16 డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... మరో రెండు నెలల్లో జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ- పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక సంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వైసీపీని ఓడించాలని, అందుకు రాష్ట్రంలోని స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. వైసీపీ పాలనలో అభివృద్ధి లేక గ్రామాలు నిర్వీర్యమై పోతున్నాయని, పంచాయతీలకు చెందాల్సిన నిధులు దారి మళ్లించడంతో రాష్ట్రంలోని12,918 గ్రామాలలో 3 కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, స్థానిక ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయి, అసమర్థులుగా, చేతకాన్ని వాళ్ళలా మా గ్రామాల ప్రజల చేత తీవ్ర నిందలు పడాల్సి వచ్చిందన్నారు. జగన్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే పల్లెలు శిధిలమైపోయి, గ్రామీణ ప్రజలు నాశనమైపోతారని, స్థానిక ప్రజా ప్రతినిధులు అన్యాయమైపోతారని అన్నారు. మన గ్రామాల, పట్టణ ప్రజలకు జగన్ చేస్తున్న అన్యాయాన్ని సాక్షాదారాలతో సహా వివరించి వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి, సింగం శెట్టి సుబ్బరామయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లు కొండయ్య, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనుంజయ యాదవ్, పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి చింతా కిరణ్ యాదవ్, సర్పంచ్ల సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు పార్థసారథిరెడ్డి, శివరామిరెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా ఎల్లారెడ్డి, సర్పంచ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి యనమల సుధాకర్, సర్పంచుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలపు వాసు, సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు సంఘటి గంగిరెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదతరులు పాల్గొన్నారు.

## వైసీపీ పని అయిపోయింది

- వైసీపీ పని అయిపోయింది
- ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- పల్లె రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



పుట్టపర్తి (చైతన్యరథం): తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం ఏర్పడి ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం ఖాయమని మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ఓడిచెరువు మండలం ఇనగలూరు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ.. పన్నుల ముఖ్యమంత్రి ఒక చేత్తో వంద రూపాయలు ఇచ్చి మరో చేత్తో ప్రజల నుంచి వెయ్యి రూపాయలు లాగేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు తెలుగుదేశం మొదటి జాబితా చూసి వైసీపీ నాయకులకు భయం పట్టుకుందని అన్నారు. వైసీపీ పనిఅయిపోయిందని, ఆపార్టీ నాయకులపై నమ్మకం లేకనే నేడు అనేక మంది టీడీపీలో చేరుతున్నారని అన్నారు. మంగళవారం పల్లె సమక్షంలో వైసీపీకి చెందిన పలువురు కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆయన ఆహ్వానించారు. జగన్ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చిన టీడీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కావాలంటే తెలుగుదేశం రావాలి

- రూరల్ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయి
- వాటిని నిర్ణీత గడువులోగానే పరిష్కరిస్తా
- సూపర్-6 కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు(చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కావాలంటే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ పరిధిలోని ఆదర్శ నగర్, సుందరయ్య కాలనీ, జాకీర్ కొట్టాల తదితర ప్రాంతాలలో జనసేన రాప్తాడు ఇన్‌ఛార్జ్ సాకే పవన్‌కుమార్ ఇతర జనసేన టీడీపీ నాయకులతో పాటు ఆమె బాబు సూపర్-6 కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్తూ.. సూపర్-6 పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ప్రతి ఇంట్లో సంక్షేమం అందించేలా పథకాలు రూపొందించారని వివరించారు. ముఖ్యంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి నెల మహిళలకు 1500ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ అమ్మకు వందనం పేరుతో 15వేల ఆర్థిక సాయం, ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి వంటి వాటి గురించి వివరించారు. చాలా మంది కాలనీ వాసులు వివిధ సమస్యలను సునీత దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీ వచ్చిన ఐదేళ్లలో సమస్యల పరిష్కారంపై ఏరోజు దృష్టి పెట్టలేదని సునీత విమర్శించారు. టీడీపీ అధికారంలోకి రాగానే నిర్ణీత గడువు లోగానే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు పలు కాలనీలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశంపార్టీలో చేరారు. కాలనీలోనే వారందరికీ సునీత కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. 50కుటుంబాల నుంచి సుమారు వంద మంది వరకు పార్టీలో చేరారు. వైసీపీ నుంచి వచ్చామన్న భావన పెట్టుకోవద్దని.. ఇక్కడ మనం ప్రజలకు మేలు చేయడమే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అది వైసీపీతో సాధ్యం కాదు కాబట్టే అనేక మంది పార్టీలోకి వస్తున్నారని... ఇక్కడ అందరితో కలసిపోయి పని చేయాలన్నారు. రాప్తాడులో టీడీపీ గెలుపే మన లక్ష్యంగా కావాలని వారికి సూచించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ కార్యకర్త వినోద్‌ను సునీతమ్మ పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

## సూపర్ సిక్స్ పథకాలతో పేదలకు ఎంతో మేలు : కే.ఈ శ్యామ్‌బాబు



పత్తికొండ (చైతన్యరథం): పత్తికొండ మండలం హెనూరు గ్రామంలో నియోజకవర్గ టీడీపీ నేత కే.ఈ శ్యామ్‌బాబు మంగళవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. బాబుతోనే భవిష్యత్తు గ్యారెంటీ అని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. మహిళ, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత, బలోపేతంతోపాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశంపార్టీ కృషి చేస్తుందని వివరించారు. చంద్రబాబు ప్రకటించిన తొలి ఏజెండా "భవిష్యత్తు గ్యారెంటీ" మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ప్రజలను చైతన్యవంతం చేసి, 2024లో టీడీపీని అధికారంలోకి తీసుకువస్తామని వివరించారు. భవిష్యత్తుకు గ్యారెంటీలోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడానికి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చెయ్యాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రజలను కోరారు. రానున్న 5 సంవత్సరాలలో టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టో ద్వారా సంక్షేమ పథకాల ద్వారా ప్రతికుటుంబానికి ఆదాయం అందబోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామస్థులను భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నమోదు చేయించారు.

## ప్రొద్దుటూరు టీడీపీలోకి భారీగా చేరికలు



ప్రొద్దుటూరు (చైతన్యరథం): పట్టణం 21వ వార్డులో మాజీ కౌన్సిలర్ కాకి తిరుపతమ్మ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ జీ.వీ ప్రవీణ్ కుమార్‌రెడ్డి సమక్షంలో స్థానికంగా నివసించే 100 కుటుంబాలు మంగళవారం టీడీపీలో చేరారు. గత ఐదేళ్లలో రాష్ట్రం వెనుకబడిపోయింది, ఈసారి ఎలాగైనా చంద్రబాబుని గెలిపించుకొని ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరిచే ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలన్న ఉద్దేశంతో పార్టీలోకి వివిధ వర్గాల ప్రజలు చేరడం శుభ పరిణామని వ్యాఖ్యానించారు.

# రైతు బాధలు మీకు పట్టవా

## జగన్ ప్రభుత్వంపై దేవినేని ఉమా మండిపాటు



మైలవరం (చైతన్యరథం): రాష్ట్రంలో కరవు తాండవిస్తోందని, జగన్ అసమర్ధ పాలనతో రాష్ట్రం కరవు కోరల్లో చిక్కుకుందని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వ చర్యలతో రైతుల జీవితాలు కకావికలం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరవు తాండవిస్తుంటే సీఎం జగన్ మొద్దు నిద్రపోతున్నాడంటూ మండిపడ్డారు. రైతుల బాధలను ఈ ముఖ్యమంత్రి ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఓవైపు ప్రకృతి వైపరీత్యం, మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల జీవితాలు కకావికలం అవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వందేళ్లలో ఎన్నడూ లేనంతగా పంట సాగు తగ్గిపోయిందని, 45 లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయని, 43 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైతు, రైతు కూలీల నేటి దుస్థితికి కారణం మీరు కాదా జగన్...అని దేవినేని ఉమా సూటిగా ప్రశ్నించారు.

## జగన్ పాలన అంతానికి చిలకలూరిపేట సభే నాంది

- చిలకలూరిపేట సభ ఏర్పాట్లపై ప్రత్తిపాటి సమీక్ష



చిలకలూరిపేట (చైతన్యరథం): చిలకలూరిపేటలో నిర్వహించే ఉమ్మడి సభతో సీఎం జగన్ పాలన అంతమవడానికి నాంది అవుతోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఏపీ ఎన్నికల యుద్ధ క్షేత్రంలో ఓ మైలురాయిగా ఈ సభ నిలిచిపోనుందని తెలిపారు. బుధవారం ఉదయం 9.32 గంటలకు సభ ఏర్పాట్లకు భూమిపూజ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ నెల 17న ప్రధాని నరేంద్ర మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పాల్గొనే ఉమ్మడి మేనిఫెస్టో సభ నిర్వహణపై నిర్వహించిన ఏర్పాట్ల కమిటీ సమావేశంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఉండవల్లిలో కమిటీల సభ్యులతో చంద్రబాబు, లోకేశ్ వేర్వేరుగా సమీక్షించారు. అనంతరం పుల్లారావు మీడియాతో మాట్లాడారు. చిలకలూరిపేటలో సభ నిర్వహణకు 125 ఎకరాలను గుర్తించామని ..అన్ని ప్రాంతాలకు చెందిన మూడు పార్టీల ముఖ్య నేతలతో 13 కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. సభ విజయవంతానికి ఏర్పాటైన 13 కమిటీలకు లోకేశ్ దిశానిర్దేశం చేశారని...ఆహార, తాగునీటితో పాటు వసతి సదుపాయాల బాధ్యతలు తనకు అప్పగించారని చెప్పారు. జగన్ పులినో..సింహాన్నో చూసి భయపడతారు అనుకుంటే ఈ బిల్డప్ జగన్ డ్రోన్‌ను చూసి కూడా భయపడ్డాడని ఎద్దేవా చేశారు. గ్రీన్ మ్యాట్ వేసి ప్రజలు సభకు రాకున్నా... దొంగ ఛానెల్ సాక్షి విజువల్స్‌తో మాయచేస్తున్నారని పుల్లారావు విమర్శించారు. సిద్ధం పేరిట బాహుబలి ట్రైలర్ చూపించాలని జగన్ ప్రయత్నించి జనానికి పులికేసి అయ్యాడని అవహేళన చేశారు. చరిత్ర ఉన్నంత వరకూ జగన్ ఒక విఫల సీఎంగా మిగిలిపోతాడన్నారు. క్రిమినల్ రికార్డ్ ఉన్నంత వరకూ జగన్ పేరు... చంచల్‌గూడ జైలు గోడలపై ఉంటుందన్నారు. జగన్ మాట ఇస్తే తప్పడని బీరాలు పలికే వైఎస్సార్‌సీపీ నేతలు... ఒకసారి ఎన్నికల ముందు ఏం చెప్పాడో గుర్తుతెచ్చుకోగలరా అని పుల్లారావు ప్రశ్నించారు. ఈ మధ్య జగన్‌కు ప్రచార పిచ్చి బాగా పట్టుకుందని... ఎక్కడ చూసినా పోస్టర్లు పెట్టుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. మరుగుదొడ్ల తలుపులపైనా పోస్టర్లు పెట్టుకున్నాడని ప్రత్తిపాటి మండిపడ్డారు.

# రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం

- రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం
- వెన్నంటే నడుస్తాం.. గ్రామాలను అభివృద్ధి చేసుకుంటాం
- వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 50 వైసీపీ కుటుంబాలు



పామర్రు (చైతన్యరథం): రాష్ట్రం అభివృద్ధి బాటలో అడుగులు వేయాలంటే తెలుగుదేశం పార్టీ రావాల్సిందేనంటూ ప్రజలు హిారెత్తిస్తున్నారు. ఈ మేరకు మొవ్వ మండలం నిడుమోలులో పామర్రు టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజా ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 50కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని ధ్వజమెత్తారని వారు మం డిపడ్డారు. జగన్‌రెడ్డి గెలుపు కోసం భుజాలు కాయలు కాసేలా జెండా మోశాం. కానీ, అధికారంలోకి వచ్చిన రోజు నుండి దోచుకోవడం, దాచుకోవడం తప్ప రాష్ట్రం కోసం చేసిందేమీ లేదు. ఒక్కటంటే ఒక్క అభివృద్ధి కార్యక్రమమూ చేయలేదు. గ్రామాల్లోని ప్రజలు తాగునీటి కోసం అల్లాడే పరిస్థితికి తీసుకొచ్చాడు. గత ఎన్నికల్లో జగన్ రెడ్డి గెలుపుకోసం పని చేశాం. కానీ నేటి నుండి జగన్‌రెడ్డి అరాచకాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని టీడీపీలో చేరిన వారు శపథం చేశారు. ఈ మేరకు వర్ల కుమార్ రాజా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రాభివృద్ధి కోసం ప్రజలంతా ఏకమై నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర బాగుపడాలన్నా, మన పిల్లలకు ఉద్యోగం, ఉపాధి దొరకాలన్నా చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉండాల్సిందేనని అర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తాడిశెట్టి నరేష్, మచిలీపట్నం గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, గ్రామ అధ్యక్షులు బొన్నలగడ్డ రవి, గ్రామ కార్యదర్శి గొంతుపులి రాము, ఫైర్ వెంకటేశ్వరరావు, మస్తాన్, షరీఫ్, మూడే శివశంకర్, రాజేంద్రప్రసాద్, తెలుగు యువత మండల అధ్యక్షులు వీర్ల నరేష్, చింతపల్లి వెంకటేశ్వరరావు,జనసేన నాయకులు,స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గంలో అడుగంటిన పారిశ్రామిక ప్రగతి

- ఫార్ములా పి4తో పూర్వ వైభవం తీసుకొస్తాం : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలమేరకు శంఖరావం కార్యక్రమాన్ని మంగళవారం గన్నవరం మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కేసరపల్లి గ్రామంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన ఉమ్మడిగా ప్రకటించిన మొదటి విడత మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... పారిశ్రామిక ప్రగతితోనే రాష్ట్ర అభివృద్ధి వేగవంతం అవుతుందని, యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఇలాంటి కీలకమైన రంగాన్ని వైసీపీ ప్రభుత్వ పెద్దలు నిర్వీర్యం చేశారని, రాష్ట్రంలో పెట్టుబడులు రాక, ఉద్యోగాలు లేక యువతతో పాటు రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి నెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సింగిల్ విండో విధానం - 2015, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ఏర్పాటు చేసి దేశంలో నెం.1 స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు. విభజిత రాష్ట్రంలోనూ ఐటీకి అత్యంత ప్రాధాన్యమిచ్చి హైదరాబాద్‌కు ధీటుగా అంతర్జాతీయ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేలా చేశారని, కృష్ణా జిల్లాలో అశోక్ లేలాండ్ బస్సుల పరిశ్రమ, గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో హెచ్.సి.ఎల్‌కు చెందిన కంపెనీ ఏర్పాటుపై కంపెనీ ప్రతినిధులు, ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, రెవిన్యూ అధికారులతో చర్చించి ఐటి సూట్‌గా గన్నవరం పరిసర ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు ఎపిఐఐసికి చెందిన కేసరపల్లిలోని భూములను హెచ్.సి.ఎల్‌కు కేటాయించి పరిశ్రమ స్థాపనకు చంద్రబాబు ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఫార్ములా పి4 చంద్రన్న నూతనంగా అవిష్కరించబోతున్న విప్లవాత్మకమైన విధానం అని పి4 అనగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్షిప్ అని దీని వలన సామాజిక ఉద్రిక్తతలు తగ్గించి మరింత ప్రగతి సాధించడానికి చంద్రన్న ఫార్ములా పి4ను ప్రతిపాదించారని తెలిపారు.

### పార్టీలో చేరిన వైసీపీకార్యకర్తలు

గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ పొట్లూరి బసవరావు గ్రామ మూడవ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు శొంఠి కిషోర్‌కి టీడీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిమ్మగడ్డ ప్రసాద్ వర్మతో పాటుగా మరో యాభై కుటుంబాలకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# సైన్డ్ భూముల్లో అక్రమాలంటూ చంద్రబాబుపై కేసు పెట్టడం దుర్మార్గం

- దళితుల అసైన్డ్ భూములు బలవంతంగా లాక్కున్న దళిత ద్రోహి జగన్
- రాజధానికి భూములిచ్చిన దళిత రైతులకు కనీసం కౌలు, పెన్షన్ ఇవ్వలేని అసమర్థుడు
- టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు కోడూరి అఖిల్



అమరావతి (చైతన్యరథం): దళిత ద్రోహానికి జగన్‌రెడ్డి నిలువెత్తు నిదర్శనమని, ఐదేళ్లలో దాదాపు 14 లక్షల ఎకరాల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములను బలవంతంగా లాక్కున్న దళిత ద్రోహి జగన్‌రెడ్డి అని తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు కోడూరి అఖిల్ ధ్వజమెత్తారు. దళితుల అసైన్డ్ భూములను బలవంతంగా లాక్కుని దోచుకున్న చరిత్ర వైఎస్ కుటుంబానిదని విరుచుకుపడ్డారు. ఇడుపులపాయలో జగన్ రెడ్డి కుటుంబం సుమారు 700 ఎకరాల అసైన్ మెంట్ భూములను ఆక్రమించి ఎస్టేట్ కట్టుకున్నారని విమర్శించారు. పెనగలూరు ఎస్టేట్, సరస్వతీ సిమెంట్స్‌లోని అసైన్డ్ భూములను దోచుకున్నది జగన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు అసైన్డ్‌దారులైన దళితులను పట్టాదారులుగా మార్చి వారికి న్యాయం చేశారు. దళిత రైతుల విజ్ఞప్తి మేరకే నాడు చంద్రబాబు నాయుడు జీవో నంబర్ 1కి అనుబంధంగా 41 జీవో తెచ్చారు. రాజధానికి భూము లిచ్చిన రైతులకు రిజిస్ట్రేషన్ భూములకు ఇచ్చినట్లుగానే అసైన్డ్ భూములకు కూడా పరిహారం ఇచ్చారు. అమరావతిలో రూ.3 లక్షలు ఉన్న అసైన్డ్ భూముల విలువను రూ.3 కోట్లకు పెంచి దళిత రైతులు ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశం కల్పించిన నేత చంద్రబాబు అని కొనియాడారు. తమకు అవసరమైన వరకు అమ్ముకుని మిగతా భూములు తమ వద్దే ఉన్నాయని.. ఎస్సీలు చెప్తున్నా జగన్‌రెడ్డి తన రాజకీయ స్వలాభం కోసం దళితుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని అన్నారు. అమరావతికి భూములిచ్చిన రైతులకు చంద్రబాబు నాయుడు రెసిడెన్సియల్, కమర్షియల్ ప్లాట్లు కేటాయిస్తే.. ఆ భూములు ఇచ్చిన రైతులకు కనీసం పెన్షన్, వార్షిక కౌలు ఇవ్వలేని అసమర్థుడు జగన్‌రెడ్డి. జగన్‌రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే రాజధానికి భూములిచ్చిన దళిత రైతుల పేర్లు సీఆర్డీఏ రికార్డుల్లో దళిత రైతుల భూములు లేవని నిరూపించాలి. లేదంటే దళితులకు వెంటనే క్షమాపణలు చెప్పాలి.

## అసైన్డ్ భూములు దోచుకున్న వ్యక్తి జగన్

- చంద్రబాబుపై కావాలనే అక్రమ కేసులు
- మండిపడ్డ టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల



విజయవాడ (చైతన్యరథం): అమరావతి రాజధానిలో అసైన్డ్ భూముల కేసులో చంద్రబాబుపై కక్షతో కేసులో ఇరికించటం దుర్మార్గమని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అమరావతి రాజధానిని జగన్ సర్వనాశనం చేశారని అమరావతి రైతులు తమ విలువైన భూములను రాజధాని కోసం త్యాగం చేస్తే.. అందులో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని ఆరోపించడం దుర్మార్గమన్నారు. అమరావతిలో అసైన్ భూముల కుంభకోణం జరిగిందంటూ పదేపదే సిట్‌తో విచారణ జరిపిస్తున్న ప్రభుత్వం ఆధారాలను ఎందుకు బయటపెట్టడం లేదన్నారు. చంద్రబాబును కావాలనే ఈ కేసులో ఇరికించి ఆయన ఇమేజ్‌ని డ్యామేజ్ చేయాలని భావించడం బాధాకరమన్నారు. భూములిచ్చిన రైతులకు 63,410 రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు చంద్రన్న ఇచ్చారని, భూములు బెదిరించి కొనుగోలు చేస్తే కేటాయించిన ప్లాట్లలో దళితుల పేర్లు వుండవు కదా అని ప్రశ్నించారు. వైసీపీకి దమ్ము, ధైర్యం ఉంటే రాజధానికి భూములిచ్చిన దళిత రైతుల పేర్లు సీఆర్డీఏ రికార్డుల్లో లేవని నిరూపించగలరా? అని పాతర్ల రమేష్ సవాల్ విసిరారు. దళిత రైతుల విజ్ఞప్తి మేరకే నాడు చంద్రబాబునాయుడు జీవో నంబర్ 1కి అనుబంధంగా 41 జీవో తెచ్చారని అన్నారు. రాజధానికి భూములిచ్చిన రైతులకు రిజిస్ట్రేషన్ భూములకు ఇచ్చినట్లుగానే అసైన్డ్ భూములకు కూడా పరిహారం అందించడం జరిగిందన్నారు. అసైన్డ్ భూములకు సంబంధించి దళితులకు న్యాయం చేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడు అని, రాజధానికి భూములిచ్చిన రైతులకు పెన్షన్, వార్షిక కౌలు ఇవ్వకుండా అసైన్డ్ రైతులను మోసం చేసిన ఘనుడు జగన్‌రెడ్డి అని మండిపడ్డారు. రాధానికి భూములిచ్చిన దళిత రైతులకు వారికి దక్కాల్సిన కౌలు, పెన్షన్ వెంటనే చెల్లించాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు.

## యాదవులను చిన్నచూపు చూస్తున్న వైసీపీ ప్రభుత్వం : నీలం యాదవ్

- ప్రజాప్రభుత్వం వచ్చాక మా సమస్యలు పరిష్కరించాలి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో గత అయిదేళ్లుగా వైసిపి ప్రభుత్వం యాదవులపై చిన్నచూపు చూస్తోందని ఆంధ్రప్రదేశ్ యాదవ హక్కుల పోరాట సమితి యువజన విభాగం ఉపాధ్యక్షుడు మట్టం నీలం యాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలపై నీలం యాదవ్ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో బిసి సామాజికవర్గంలో 21శాతం ఉన్న యాదవులు అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. యాదవులకు తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటకలలో సెమీ నమాడిక్ ట్రైబ్ (ఎస్ఎన్ టి) రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి, ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలుచేయాలి. యాదవ సంచారజాతుల్లో 50సంవత్సరాలు నిండినవారికి రూ.6వేల పెన్షన్ ఇవ్వాలి. జనాభా ప్రాతిపదికన యాదవులకు చట్టసభల్లో సీట్లు, కార్పొరేషన్ పదవులు, నిధులు కేటాయించాలి. యాదవులను బిసి - డి నుంచి బిసి-ఎలోకి చేర్చాలని నీలం యాదవ్ విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. చంద్రబాబునాయుడు స్పందిస్తూ తెలుగుదేశం పార్టీ బలహీనవర్గాలకు పుట్టినిల్లు లాంటిదని, రాబోయే ప్రభుత్వం బిసిల్లోని అన్నివర్గాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## రత్నాలచెరువులో సూపర్‌సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ
- కరకట్ట కమల్ హాసన్‌లా నటిస్తే ప్రజలు అన్నీ గమనిస్తున్నారు
- కాండ్రు కుటుంబం దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదు

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ అధినేత ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తెలిపారు. మంగళవారం సూపర్ సిక్స్ పథకాలపై మంగళగిరి 21వ వార్డులోని రత్నాల చెరువులో టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డులో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్‌సిక్స్ పథకాలపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనూరాధ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో బాబు సూపర్-6 హామీలను ప్రజలకు వివరించడానికి డోర్ టూ డోర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వస్తే బాగుంటుందని ప్రజలే చెప్పే పరిస్థితి నేడు వచ్చిందన్నారు. రత్నాలచెరువులో ఎన్నో ఏళ్లుగా ఇళ్ల పట్టాలు లేని పేదలకు నారా లోకేష్ గెలవగానే పట్టాలిస్తారని దీనివల్ల ప్రజల్లో భరోసా ఏర్పడుతుందన్నారు. నారా లోకేష్ మంగళగిరి నియోజవర్గ ప్రజల కోసం ప్రత్యేకంగా కొండ పోరంబోకు, అటవీ, నీటిపారుదల, దేవాదాయ, రైల్వే భూముల్లో మూడుతరాలుగా ఇళ్లు కట్టుకుని నివాసం ఉంటున్న స్థలాలు రెగ్యులరైజ్ చేయడం, నిరు పేద కుటుంబాలకు 20వేల ఇళ్లు నిర్మించి ఇస్తారని చెప్పారు. కాండ్రు కమల, మురుగుడు హనుమంతురావు నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో ఆలోచించాలన్నారు. కాండ్రు కుటుంబ దోచుకోవడం.. దాచుకోవడం తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. పేదలకు కనీసం ఇళ్ల పట్టాలు కూడా ఇప్పించకుండా మోసం చేశారని విమర్శించారు. ఆళ్ళ రామకృష్ణారెడ్డి 10 సంవత్సరాలుగా చేనేతలను అవమానిస్తున్నారని అన్నారు. ఆర్కే మంగళగిరి మొత్తాన్ని అన్ని రకాలుగా దోచుకున్నారని ఆరోపించారు. కరకట్ట కమల్ హాసన్‌లా నటిస్తే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో నారా లోకేష్ లక్ష ఓట్ల మేజార్టీతో గెలవబోతున్నారని, మంగళగిరి నియోజకవర్గ సమస్యలు తీర్చబోతున్నారని చెప్పారు.



## సామాన్యులపై జగన్‌రెడ్డి యుద్ధం

- పచ్చి అబద్ధాలతో ప్రజల్ని మోసం చేస్తున్న వైసీపీ
- మండిపడ్డ టీడీపీ నేత వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం) : జగన్ మళ్ళీ అధికారంలోకి రావాలని అడ్డదారులు తొక్కుతున్నారని, ఎన్ని కుతంత్రాలు చేసినా జనం సభలకు రావటంలేదని, గత్యంతరం లేక గ్రాఫిక్స్‌ను నమ్ముకున్నారని గుడివాడ నియోజకవర్గ టీడీపీ నేత వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. సిద్ధం సభకు మీడియాకు అనుమతి లేదంటూ పోలీసు అధికారులతో నోటీసులు ఇప్పించారని, దీనికి ప్రధాన కారణం గ్రాఫిక్స్ బాగోతం బయట పడుతుందని రానివ్వలేదన్నారు. సిద్ధం సభల పేరిట సామాన్యులపై యుద్ధం ప్రకటించారని, సభకు రాకపోతే ప్రభుత్వ పథకాలు తొలగిస్తామని భయభ్రాంతులకు గురిచేయటం ఏమిటని ప్రశ్నించారు. మంగళవారం వెనిగండ్ల రాము గన్నవరంలోని రెండోవ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో అమలు కానీ హామీలు ఇచ్చి, నేడు వాటిని నిలబెట్టుకున్నానని జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. 85శాతం హామీలను అమలుచేయకుండా మాటతప్పి మడమ తిప్పారని మండిపడ్డారు. సంక్షేమానికి బడ్జెట్‌లో జగన్ 15శాతం ఖర్చు చేయగా, చంద్రబాబు 19శాతం ఖర్చుచేశారని వివరించారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్ రద్దుచేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. ఇద్దరు బిడ్డలకు అమ్మఒడి అని చెప్పి ఒక్కబిడ్డతో సరిపెట్టి అందులోనూ కోతవేశారన్నారు. రైతు భరోసాకు రూ.12500 హామీపై మాట తప్పారన్నారు. రాష్ట్ర నిధుల నుంచి కేవలం రూ.7500 మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కేంద్రం ఇచ్చే రూ.6వేలను తానే ఇచ్చినట్లు అబద్ధాలు ఆడుతూ ప్రచారం చేసుకోవడం రైతులను దగా చేయటం కాదా అని నిలదీశారు. 25 లక్షలు పక్కా ఇళ్ళు ఉచితంగా ఇస్తానని చెప్పి పేదలను అప్పులపాలు చేసి సెంటు పట్టాపేరుతో రూ.7వేల కోట్లు కుంభకోణం చేశారన్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీలకు కేంద్రం పంపిన రూ.12వేల కోట్లు నిధులను జగన్ దారి మళ్ళించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని అన్నారు. జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థి నానాజీ గెలుపే లక్ష్యం

- టీడీపీ- జనసేన ఆత్మీయ సమావేశంలో పిల్లి అనంతలక్ష్మీ పిలుపు

కాకినాడ (చైతన్యరథం): తెలుగుదేశం- జనసేన ఉమ్మడి అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) గెలుపే లక్ష్యంగా ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, రాక్షస సంహారానికి దేవతలు చేపట్టిన యజ్ఞం వలె అధికార వైకాపా దుర్మార్గాలను అడ్డుకోవాలంటూ ఇరు పార్టీల నేతలు చేసిన ప్రసంగం కార్యకర్తల్లో పూర్తి ఉత్తేజాన్ని నింపింది. టీడీపీ-జనసేనలకు చెందిన నాయకులు వారి మనసులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. తెలుగుదేశం తెలుగుదేశం రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ దుర్మగా దుర్మార్గ వైసీపీ నేతలు తనను పై తప్పుడు ప్రచారాలను వారి సామాజిక మాధ్యమంలో ప్రసంగం పార్టీ మారేది లేదని దీనిని టీడీపీ-జనసేన కార్యకర్తలు ఖండించాలంటూ పిలుపునిచ్చారు. తెలుగుదేశం-జనసేన పార్టీల కార్యకర్తల సమన్వయ సమావేశం రూరల్ మండలం ఇంద్రపాలెంలోని పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి కన్వెన్షన్ హాల్ నందు మంగళవారం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన పాలన సాగుతుందని అలాంటి పాలన అంతమొందించి రాష్టంలో అభివృద్ధి, సంక్షేమ పాలన అందించే చంద్రబాబు పాలన తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీ ఉమ్మడి పొత్తు రాష్ట్ర అభివృద్ధి కోసమేనని చెప్పారు. గత 40 ఏళ్లు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం గుర్తు సైకిల్ వుండేదని ఇప్పుడు పొత్తులో భాగంగా గ్లాస్ గుర్తు వచ్చిందని తెలుగుదేశం కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేసి ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీను గెలిపించుకోవాలని అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్న చిన్న అభిప్రాయ భేదాలు ఉన్నా అంతిమంగా అధినేత చంద్రబాబు ఆదేశాలు పాటించి ప్రచారంలో వేగం పెంచాలన్నారు.






## రాజమౌళి సినిమాలో మహేష్
# ద్విపాత్రాభినయం?

సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ అడ్వంచెరస్ మూవీ తెర కెక్క నున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో రోజుకో వార్త సామాజిక మాధ్యమాల వేదికగా చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారన్న వార్త ఇప్పుడు వైరల్ అవుతోంది. దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన లేకపోయినా ఈ వార్త మహేశ్ అభిమానులకు రెట్టింపు ఆనందా న్ని ఇస్తోంది. అందుకు కారణం లేక పోలేదు.ఒకే సినిమాలో రెండు వైవిధ్య మైన పాత్రలు పోషించిన మహేశ్ ఇప్పటి వరకూ ద్విపాత్రాభినయం చేయలేదు(బాల నటుడిగా కొడుకు దిద్దిన కాపురం మిన హా). మరోవైపు రాజమౌళి గత చిత్రాలైన ప్రభాస్ 'బాహుబలి', రవితేజ 'విక్రమార్కు డు' చిత్రాల్లో హీరోలతో డ్యూయల్ రోల్ చేయించి హిట్ కొట్టారు. దీంతో ఈ వార్త టాక్‌ఆఫ్ ది టౌన్ అయింది. అయితే, కథ, స్క్రిప్ట్ పరంగా అసలు అలాంటి చర్చే జర గలేదని చిత్ర వర్గాలు చెబుతున్నాయట. ఏదేమైనా సినిమా గురించి రాజమౌళి అధి కారికంగా ప్రకటించేవరకూ రోజుకో వార్త వైరల్ అవడం ఖాయంగా కనిపిస్తోంది.

**కొనసాగుతున్న నటీనటుల వేట...**

మరోవైపు సినిమాకు సంబంధించి కీలక పాత్రల్లో కనిపించే నటీనటుల కోసం వేట కొనసాగుతోంది. భారీ బడ్జెట్‌తో తీయబోయే ఈ మూవీలో వివిధ భాషా నటులు నటించను న్నారు. ఈ క్రమంలో కథకు అనుగుణంగా సరి పోయేవారి కోసం చిత్రబృందం అన్వేషణ మొదలుపెట్టింది. ఇప్పటికే బాలీవుడ్‌లో ఒకరిద్దరు ముఖ్య నటులకు స్క్రిప్ట్ కూడా వినిపించినట్లు టాక్. దీనిపై మరికొద్ది రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**మూడు గెటప్పులకు ఓకే?**

ఇక సినిమాలో మహేశ్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారు. ఆయన లుక్‌లకు సంబంధించి స్కెచ్‌లుపూర్తయ్యాయి కూడా. మొత్తం ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేయగా, అందులో మూడింటిని ఓకే చేశారని టాక్. కథకు,మహేశ్ ఆహార్యాని కి సరిపోయేలా ఆలుక్స్‌లో మహేశ్‌ను టెస్ట్ ఫొటో షూట్ చేయనున్నారు. ఇంకో వైపు మహేశ్ బ్రాండింగ్ చేయనున్న ప్రకటనల కు సంబంధించి షూటింగ్‌లు కూడా శర వేగంగా జరుగుతున్నాయి. ఒక ఏసీల కంపెనీతో పాటు, శీతల పానీయానికి సంబంధించిన షూట్ పూర్తయింది. ఇటీవల వరుసగా మహేశ్ కొత్త స్టిల్స్ రావడం వెనక కారణం అదే. మిగిలిన యాడ్స్‌ను కూడా త్వరగా పూర్తిచేసి, రాజ మౌళి సినిమాకు మహేష్ పూర్తిగా సన్నద్ధం కాను న్నారు.త్వరలోనే ఇందు కు సంబంధించిన అధి కారిక ప్రకటన వెలు వడనుంది. తర్వాత కొంత సమయం ప్రీ-ప్రొడక్షన్ వర్క్‌కు తీసుకుని జూన్‌లేదా జులై నుంచి రెగ్యుల ర్ షూటిం గ్ చేయడానికి సిద్ధమవు తున్నారు.

## ఎంత తొక్కినా రెట్టింపు ఉత్సాహంతో పైకి లేస్తాను!



విశ్వక్‌సేన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'గామి'. ఇటీవల ప్రేక్షకుల ముందు కొచ్చి న ఈ చిత్రం పాజిటివ్ టాక్ తెచ్చుకుని మంచి కలెక్షన్లు రాబడుతోంది. అయితే, సినిమా విడుదలైన ప్పటి నుంచి కొందరు తక్కువ రేటింగ్ ఇస్తున్నారని చిత్ర బృందం పోస్ట్‌లు పెడుతోంది. ఈ వ్యవహారంపై విశ్వక్ ఇన్ స్టా వేదికగా స్పందిం చారు. ఈ మేరకు ఓ నోట్ విడుదల చేశారు. "గామి'ని ఇంతపెద్ద హిట్ చేసినందు కు ప్రేక్షకులకు, సినీ ప్రియులకు ధన్య వాదాలు. దీని రేటింగ్ విషయంలో నా దృష్టికి వచ్చిన సమస్య గురించి మాట్లాడాలను కుం టున్నా. కొందరు ఈ చిత్రానికి 10కు 1 రేటింగ్ ఇచ్చి దెబ్బతీయాలని చూస్తున్నారు. రక రకాల యాప్స్ సహ కారంతో ఫేక్ రేటింగ్ ఇవ్వడం వల్ల 9ఉన్న రేటింగ్ ఒకటికి పడి పో యింది.మీరు ఎన్నిసార్లు కిందికి లాగినా రెట్టిం పు ఉత్సాహంతో పైకి లేస్తాను. ఇలాంటి పనులు ఎవరు, ఎందుకు చేస్తున్నారో నాకు తెలియదు. కానీ,ఎలాంటి సందర్భంలోనైనా మంచి సినిమా ను ప్రేక్షకులు ఆదరిస్తారని మరోసారి రుజు వైంది. 'గామి'ని సపోర్ట్ చేస్తోన్న ప్రేక్ష కులకు, మీడియాకు కృతజ్ఞతలు. ఈ వ్యవహారం పై చట్టపరంగా ముందుకు వెళ్తాను' అని రాసు కొచ్చారు. విశ్వక్ అఘోరాగా కనిపించిన ఈ చిత్రంతో విద్యాధర్ కాగిత దర్శకుడిగా పరిచయం అయ్యారు.

## సల్మాన్‌తో మురుగదాస్ భారీ యాక్షన్ చిత్రం




దక్షిణాది అగ్ర దర్శకుల్లో ఒకరైన ఏఆర్ మురుగదాస్ కొంత గ్యాప్ తర్వాత తన నూతన చిత్రాన్ని ప్రకటించారు. బాలీవుడ్ అగ్రనటుడు సల్మాన్ ఖాన్ హీరోగా ఓ భారీ యాక్షన్ చిత్రం చేయను న్నట్లు ట్విట్టర్ వేదికగా తెలిపారు. బాలీవుడ్‌లో ఇప్పటికేఅయన ఆమిర్‌ఖాన్‌తో 'గజిని' చిత్రాన్ని రీమేక్ చేసి హిట్ కొట్టారు. ఇటీవల కోలీవుడ్ హీరో విజయ్, శివ కార్తికేయన్ వంటి స్టార్ హీరోలతో మురగదాస్ సినిమా తీస్తున్నట్లు వార్త లొచ్చాయి. కానీ అవివర్కవుట్ కాలేదు. ఇప్పుడు బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తో సినిమా చేసే ఛాన్స్ ఆయ నకు దక్కింది. ఇదే విషయాన్ని సల్మాన్ ఖాన్ కూడా ట్విట్టర్ వేదికగా తెలిపారు. "టాలెంటెట్ డైరెక్టర్ మురుగదాస్, నా మిత్రుడు సాజిద్ నదియావాలాతో కలిసి ఎగ్జైటింగ్ సినిమాకు పని చేయబో తున్నా. ఈకలయిక నాకెంతో ప్రత్యేకం. అందరి ఆశీస్సులతో జర్నీ ముందుకు సాగాలని కోరుతున్నా. 2025 రంజాన్ పండుగకు ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అని తెలిపారు. అయితే ఈ చిత్రం మురుగదాస్ తరహాలో చక్కని సందేశంతోపాటు పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఉండబోతుందని తెలుస్తోంది. ఈ యాక్షన్ చిత్రం కోసం ఎఆర్ మురుగదాస్ చాలా కాలంగా స్క్రీన్ ప్లే వర్క్ చేస్తున్నారు. ఈచిత్రంతో మురుగదాస్ భారీ కమ్‌బ్యాక్ ఇస్తాడని అభిమానులు భావిస్తున్నారు.

# రంజీ టైటిల్ దిశగా ముంబై

***విదర్భ ముందు 538 పరుగులు భారీ లక్ష్యం***

***- అదరగొట్టిన ముంబై బ్యాటర్లు, ముషీర్‌ఖాన్ సెంచరీ***



ముంబయి: 41 సార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచిన ముంబయి... మరోసారి టైటిల్ దిశగా సాగుతోంది. విదర్భతో జరుగుతున్న ఫైనల్‌లో తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. రెండో ఇన్నింగ్స్‌లో 141/2 స్కోరుతో మూడో రోజు మంగళవారం ఆటను ప్రారంభించిన ముంబయి... 418 రన్స్‌కు ఆలౌటైంది. ఈ క్రమంలోనే ప్రత్యర్థి జట్టుకు 538 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ముషీర్ ఖాన్ (136, 326 బంతుల్లో 10 ఫోర్లు) సెంచరీ బాదాడు. శ్రేయస్ అయ్యర్ (95, 111 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) త్రుటిలో శతకం చేజార్చుకున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 14 నెలల తర్వాత అతడికిది తొలి అర్ధ శతకం.

కెప్టెన్ అజింక్య రహానె (73, 143 బంతుల్లో) కూడా మెరిశాడు. శామ్స్ ములాని 50 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. విదర్భ బౌలర్లలో హర్ష్ దూబె ఐదు వికెట్లతో ఆకట్టుకున్నాడు. యశ్ ఠాకూర్ 3, ఆదిత్య థాక్రే, అమన్ తలో వికెట్ పడగొట్టారు. మూడో రోజు ఆట ముగిసేసరికి విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 10 పరుగులు చేసింది. ధ్రువ్ షోరె (7), అథర్వ తైడే (3) నాటౌట్‌గా క్రీజులో ఉన్నారు.

***ముంబయి తొలి ఇన్నింగ్స్: 224 ఆలౌట్***

***విదర్భ తొలి ఇన్నింగ్స్: 105 ఆలౌట్***

# పంత్‌కు లైన్ క్లియర్

## ఫిట్‌గా ఉన్నాడని ప్రకటించిన బీసీసీఐ



ఢిల్లీ: ఈ ఏడాది ఐపీఎల్ ఆరంభానికి ముందు డ్యాషింగ్ బ్యాట్స్‌మెన్-వికెట్‌కీపర్ రిషబ్ పంత్ విషయంలో బీసీసీఐ శుభవార్త చెప్పింది. రిషబ్ పంత్ ఫిట్‌గా ఉన్నాడని బీసీసీఐ ప్రకటించింది. 2022, డిసెంబర్ 30న ఉత్తరఖండ్‌లో రోడ్డు ప్రమాదం జరి గిన దాదాపు 14నెలల సుదీర్ఘ పునరావాసం, రికవరీ ప్రక్రియ తర్వాత రిషబ్ పంత్ ఫిట్‌గా ఉన్నాడని ప్రకటిస్తున్నాం. రాబోయే ఐపీఎల్ -2024కు ముందు వికెట్ కీపర్ -బ్యాటర్‌గా ఫిట్‌గా ఉన్నాడని నిర్ధారిస్తున్నాం" అని ఎక్స్ వేదికగా బీసీసీఐ వెల్లడించింది. దీంతో ఐపీఎల్‌లో పంత్ ఆడడానికి మార్గం సుగుమమైంది. దీంతో " 2024 ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు పంత్ నాయ కత్వం వహించనున్నాడు.

కాగా 2022 డిసెంబర్‌లో ఢిల్లీ నుంచి తన సొంత ఊరు వెళ్తుండగా ఢిల్లీ-డెహ్రా డూన్ హైవేపై పంత్ కారు ప్రమాదానికి గురయి,తీవ్ర గాయాలపాలయ్యాడు. అదృష్ట శాత్తూ ప్రాణాలతో బయటపడ్డాడు. మోకా లికి కీలకమైన శస్త్రచికిత్స జరిగింది. అయి తే ఈ ప్రమాదం కారణంగా పంత్ 14 నెలలపాటు క్రికెట్‌కు దూరమవ్వాల్సి వచ్చిం ది. సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి క్రికెట్ ఆడబోతున్నాడు.

కొన్నివారాల క్రితమే వికెట్ కీపింగ్, బ్యాటింగ్, రన్నింగ్, వార్మప్, స్కిల్ ట్రెనింగ్‌తో సహా అన్నింటిలోనూ శిక్షణ మొదలుపెట్టాడు. ఫిట్‌నెస్ కోసం పలు కస రత్తు కూడా చేశాడు. దీంతో అతడిని పూర్తి గా పరిశీలించిన అనంతరం ఫిట్‌గా ఉన్నా డని బీసీసీఐ ప్రకటించింది. పంత్ అందు బాటులోకి రావడం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు సానుకూలమైన పరిణామంగా మారనుంది. పంత్ లేమితో ఆ జట్టు ఐపీఎల్ 2023 సీజన్‌లో బ్యాటింగ్ పరంగా ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే.

## టీ20 వరల్డ్‌కప్‌కు షమి దూరం ఐపీఎల్‌లోనూ ఆడడు

న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక టీ20 వరల్డ్‌కప్ ఆరంభానికి ముందే భారత జట్టుకు గట్టి షాక్ తగిలింది. ఈ మెగా టోర్నీకి స్టార్ పేసర్ మహ్మద్ షమి దూరం కానున్నాడు. గతనెల 26న షమి చీలమండ గాయానికి లండన్‌లో సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అతను ఎప్పటి నుంచి బరిలోకి దిగుతాడనే విషయమై బీసీసీఐ కార్యదర్శి జైషా స్పష్టతనిచ్చాడు. ఇప్పటికే షమి ఐపీఎల్‌లో ఆడని విషయం తేలిపోగా.. తాజాగా అతను సెప్టెంబరులో బంగ్లాదేశ్‌తో జరిగే టెస్టు సిరీస్ నుంచి అందుబాటులో ఉంటాడని షా పేర్కొన్నాడు. దీంతో ఈ ఏడాది జూన్‌లో జరిగే ఐసీసీ టీ20 వరల్డ్‌కప్‌లో షమి ఆడబోడనే విషయం స్పష్టమయింది. 2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో భారత ఓటమి తర్వాత షమి గాయంతో క్రికెట్‌కు దూరమయ్యాడు. పెయిన్ కిల్లర్ ఇంజక్షన్ చేయించుకుంటూనే ఆ వరల్డ్‌కప్ ఆడినట్టు షమి అప్పట్లో తెలిపాడు. ప్రస్తుతం షమి జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో కోలుకుంటున్నాడు.






## టిక్‌టాక్‌పై మాటమార్చిన ట్రంప్

వాషింగ్టన్: యూజర్ల సమాచారం సేకరిస్తున్నారనే ఆరోపణలతో భారత్ సహా పలు దేశాలు టిక్ టాక్‌పై నిషేధం విధించాయి. గతంలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అమెరికా కూడా దీనిపై చర్యలకు సిద్ధమైంది. కానీ, న్యాయపరమైన సమస్యల కారణంగా అది కార్యరూపం దాల్చలేదు. తాజాగా మరోసారి దీనిపై చర్చ మొదలైంది. బుధవారం టిక్‌టాక్‌పై నిషేధం విధించే బిల్లును రిపబ్లికన్లు యూఎస్ హౌస్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో టిక్‌టాక్‌కు మద్దతుగా ట్రంప్ వ్యాఖ్యలు చేయడం ఇందుకు కారణం. దానిపై నిషేధం విధిస్తే ఫేస్‌బుక్ లాభపడుతుందని ఆయన చెబుతున్నారు. "టిక్‌టాక్‌తో మంచీ, చెడు రెండూ ఉన్నాయి. దేశంలో యువత సహా ఎంతోమంది ఆ యాప్‌ను ఇష్టపడుతున్నారు. దానిపై నిషేధం విధిస్తే ఫేస్‌బుక్‌కు లాభం చేకూరుతుంది. ఆ సంస్థ వ్యాపారం రెండితలవుతుంది. వాస్తవానికి అమెరికన్లకు నిజమైన శత్రువు ఫేస్‌బుక్. ఎన్నికల్లో అది జోక్యం చేసుకోవడం మంచిది కాదు. టిక్‌టాక్ ద్వారా అమెరికన్ల డేటా చైనా సేకరించడం దేశ భద్రతకు ముప్పే. కానీ, దానిపై నిషేధం విధించి ఫేస్‌బుక్‌ను పెద్దదాన్ని చేయడం మంచిది కాదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. టిక్‌టాక్‌కు అమెరికాలో 150మిలియన్ల యూజర్లు ఉన్నారు. దీన్ని చైనాకు చెందిన బైట్‌డ్యాన్స్ అనే సంస్థ నిర్వహిస్తోంది. ఈ యాప్ వద్ద ఉన్న అమెరికన్ల సమాచారం చైనా చేజిక్కించుకునే అవకాశం ఉందని కొంతకాలంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో బైట్ డ్యాన్స్ సంస్థ టిక్‌టాక్‌ను అమ్మేయాలని అమెరికా ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. లేదంటే దానిపై నిషేధం విధిస్తామని హెచ్చరించింది. బుధవారం దీనిపై ఓటింగ్ జరగనుంది. అయితే, టిక్‌టాక్‌కు యువతలో ఉన్న ఆదరణ, గత అధ్యక్ష ఎన్నికల్లో ఫేస్‌బుక్ జోక్యం చేసుకుందనే ఆరోపణల నేపథ్యంలో సొంత పార్టీ నేతలు ప్రవేశపెట్టబోయే బిల్లును ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు.

## అమెరికాకు క్యూ కడుతున్న భారత విద్యార్థులు

**దశాబ్ద కాలంలో 8 రెట్లు పెరుగుదల**



వాషింగ్టన్: తమ కలలను సాకారం చేసుకునేందుకు ఏటా లక్షల మంది భారతీయ యువత విదేశీబాట పడుతున్నారు. వీరంతా తమ ఉజ్వల భవిష్యత్తు కోసం తొలి ప్రాధాన్యంగా అమెరికానే ఎంచుకుంటున్నారు. అక్కడి ప్రతిష్టాత్మక యూనివర్సిటీల్లో సీటు పొందేందుకు తల్లిదండ్రులు తమ ఆస్తులు అమ్మేందుకూ వెనుకాడటం లేదు. ఇలా అగ్రరాజ్యంలో అడుగుపెడుతోన్న వారి సంఖ్య దశాబ్దికాలంలో 8 రెట్లు పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. కేవలం 2012-28 విద్యా సంవత్సరంలోనే వీరి సంఖ్య 35శాతం పెరిగింది. మరే దేశం కూడా భారతీయ విద్యార్థులను ఈ స్థాయిలో ఆకట్టుకోలేకపోతోందని ఇందుకు పలు కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్‌లో ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సీటు సాధించడం కంటే అమెరికాలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందడం సులువుగా మారింది. ఇక్కడి యూనివర్సిటీల్లో ప్రవేశాల ఆమోదం రేటు 0.8 శాతంగా ఉండగా... అమెరికాలో పేరుగాంచిన హార్వర్డ్ యూనివర్సిటీ (3శాతం), మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల్లోనే (4శాతం) అధికంగా ఉండటం గమనార్హం. సైన్స్, మ్యాథ్స్, ఇంజినీరింగ్ విభాగాల్లో ఎక్కువమంది ఉన్నత విద్యనభ్యసిస్తుండగా... యూజీ ప్రోగ్రామ్‌ల వైపు భారత మధ్యతరగతి యువత ఆసక్తి చూపడం క్రమంగా పెరుగుతోంది. దాదాపు 15 లక్షల మంది భారతీయ విద్యార్థులు విదేశాల్లో చదువుతున్నట్లు అంచనా. వీరిలో కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్ దేశాల వైపు అధికంగా చూస్తున్నప్పటికీ అగ్రరాజ్యంతో పోల్చితే తక్కువే. కేవలం అమెరికాలోనే ప్రస్తుతం 2,69,000 మంది చదువుతున్నారు. ఒక్క 2022-23 విద్యా సంవత్సరంలోనే ఈ సంఖ్య 35శాతం పెరగడం గమనార్హం. అమెరికా యూనివర్సిటీల్లో ఇప్పటివరకు చైనా విద్యార్థులే అధికశాతం ఉండగా.. తాజాగా భారత్ ఆ స్థానాన్ని అధిగమించేలా దూసుకెళ్తోంది. గత నాలుగేళ్లుగా యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, డల్లాస్‌లలో చైనా విద్యార్థుల సంఖ్య 1200 నుంచి 400లకు పడిపోగా... భారతీయ విద్యార్థుల సంఖ్య మాత్రం 3,000 నుంచి 4,000లకు పెరగడం స్పష్టమవుతోంది. అంతర్జాతీయ విద్యార్థుల తాకిడి భారీగా ట్యూషన్ ఫీజులు వసూలుచేసే అమెరికా కాలేజీలకు ఆర్థిక వనరుగా మారుతోంది. దీంతో భారత్‌లోని టైర్ 2, టైర్ 3 పట్టణాలపై దృష్టి పెడుతోన్న అమెరికా విద్యాసంస్థలు... విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నాయి. వివిధ కార్యక్రమాల ద్వారా భారత్‌తో బంధాలను మరింత పెంచుకుంటున్నాయి.

# రెబెల్స్‌కు తలొగ్గిన హైతీ ప్రధాని

**పదవికి రాజీనామా**




పోర్ట్ ఒ ప్రిన్స్: హైతీలో గత కొన్ని వారాలుగా నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో సాయుధ గ్యాంగుల ఒత్తిడికి దేశాధినేత తలొంచారు. ప్రధాని పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు అరియల్ హెన్రీ ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సలహాదారు జోసఫ్ జూనియర్ ధ్రువీకరించారు. సరికొత్త తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడే వరకు మాత్రం ఆయనే పదవిలో కొనసాగుతారని వివరించారు. నిన్న గయానా అధినేత, కరేబియన్ కమ్యూనిటీ ఛైర్మన్ ఇర్ఫాన్ అలీ మాట్లాడుతూ హెన్రీ పదవిని వీడతారని వెల్లడించారు. కరేబియన్ దేశాల సమూహారమైన 'కారికామ్' సోమవారం భేటీ అయింది. హైతీలో ఎన్నికల కోసం అధికార మార్పిడికి కౌన్సిల్ ఏర్పాటు చేయడం, ఎన్నికల నిర్వహణపై చర్చించింది. అదే సమయంలో తాత్కాలిక ప్రధాని ఎవరన్న అంశంపై చర్చించారు. హైతీలోని సాయుధ ముఠాలతో పోరాడేందుకు ఐరాస భద్రతా కార్యక్రమం సాయం తీసుకొనేందుకు ప్రధాని అరియల్ హెన్రీ ఇటీవల కెన్యాకు వెళ్లారు. ఆ దేశం నుంచి 1000 మంది పోలీసు అధికారులను రప్పించి హైతీలో సాయుధ గ్యాంగులను అణచి వేసేలా ఓ ఒప్పందంపై సంతకం చేశారు. సరిగ్గా అదే సమయంలో దేశ రాజధాని పోర్ట్ ఒ ప్రిన్స్‌లో ఒక్కసారిగా అల్లర్లు చెలరేగాయి. ప్రధాన కారాగారంపై దాడి చేసి దాదాపు 4000 మంది కరుడుగట్టిన ఖైదీలను సాయుధ గ్యాంగులు విడిపించాయి. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. వీరంతా కలిసి రాజధానిని పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకొన్నారు. ప్రధాని రాజీనామా చేయాలని దుండగులు డిమాండ్ చేస్తున్నారు. జిమ్మీ చెరిజియర్ అలియాస్ బార్బెక్యూ అనే మాజీ పోలీస్ అధికారి ఈ అల్లర్లకు ప్రధాన కారకుడని అనుమానిస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు, ప్రధాన రహదారులు, పోలీస్ స్టేషన్లపై సాయుధుల దాడులు పెరిగిపోయాయి. దీంతో ప్రధాని హెన్రీ అమెరికాలో నిలిచిపోవాల్సి వచ్చింది. మరోవైపు సుదీర్ఘ కాలంగా దేశంలో ఎన్నికలు జరగనీయకుండా ఆయన వాయిదా వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

# బోయింగ్ మాజీ ఉద్యోగి అనుమానస్పద మృతి

**విమానాల తయారీలో లోపాలను ఎత్తిచూపిన బార్నెట్**



వాషింగ్టన్: బోయింగ్ విమానాల తయారీలో నాణ్యతా లోపాలను ఎత్తిచూపిన మాజీ ఉద్యోగి జాన్ బార్నెట్ అనుమానాస్పదంగా మృతిచెందాడు. దక్షిణ కరోలినాలోని ఓ హోటల్ పార్క్‌లోని ట్రక్కులో విగతజీవిగా పడి ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. ప్రాథమిక విచారణ అనంతరం 'ఆత్మహత్య'గా భావిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 32 ఏళ్ల పాటు కంపెనీలో పనిచేసిన ఆయన 2017లో అనారోగ్య కారణాలతో ఉద్యోగ విరమణ చేశారు. బెర్నెట్ ఈ నెల 9న ఓ విచారణకు హాజరు కావాల్సింది. కానీ, ఆయన రాకపోవటంతో హోటల్‌లో ఆరా తీశారు. చివరకు ట్రక్కులో విగతజీవిగా పడి ఉండడాన్ని గుర్తించారు. ఆయన మృతిపై బోయింగ్ విచారం వ్యక్తం చేసింది. తయారీలో నాణ్యత విషయంలో బోయింగ్, దానికి విడి భాగాలను సరఫరా చేస్తున్న స్పిరిట్ ఏరోసిస్టమ్స్ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. దీనిపై ప్రస్తుతం పెద్ద ఎత్తున తనిఖీలు కొనసాగుతున్నాయి. పలు అంశాలు కోర్టు పరిధిలోనూ ఉన్నాయి. వీటన్నింటిలో బార్నెట్ సాక్షిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మరణంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఎమర్జెన్సీ తలుపు ఊడిపడిన ఘటనలో బోయింగ్‌పై అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ నేర విచారణ ప్రారంభించిన సంగతి తెలిసిందే.

**ఇవీ బార్నెట్ ఆరోపణలు...**

బోయింగ్ 181 డ్రీమ్‌లైనర్ తయారు చేసే దక్షిణ చార్లెస్టన్ ప్లాంటులో బార్నెట్ 2010 నుంచి క్వాలిటీ మేనేజర్‌గా పనిచేశారు. ఉద్యోగులకు కంపెనీ కొన్ని లక్ష్యాలను నిర్దేశించి వాటిని చేరుకోవడానికి గడువు విధిస్తోందని 2019లో ఓ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బార్నెట్ తెలిపారు. దీని వల్ల ఒత్తిడికి గురై నాణ్యత విషయంలో ఉద్యోగులు రాజీ పడాల్సి వస్తోందని ఆరోపించారు. కొన్ని విడిభాగాలను పాత విమానాల నుంచి తీసి కొత్త వాటికి బిగిస్తున్నారని చెప్పారు. మరోవైపు 1187 డ్రీమ్‌లైనర్‌లో ఆక్సిజన్ వ్యవస్థలను పరీక్షించినప్పుడు 25శాతం విఫలమయ్యాయని తెలిపారు. అంటే అత్యవసర సమయంలో ప్రతి నాలుగు ఆక్సిజన్ మాస్కుల్లో ఒకటి పనిచేయకపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ విషయాన్ని మేనేజర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ... ఎలాంటి చర్యలు తీసుకోలేదని వెల్లడించారు. ఆయన ఆందోళనలను బోయింగ్ విస్మరించినప్పటికీ... అమెరికా "ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ మాత్రం పరిగణనలోకి తీసుకుంది. తనిఖీలు చేసి పలు విమానాల్లో దాదాపు 50 విడి భాగాలు కనిపించడం లేదని తేల్చింది. దీనిపై కంపెనీని వివరణ కోరింది. అత్యవసర ఆక్సిజన్ మాస్కుల విషయానికి వస్తే... వాటిని సరఫరా చేసిన కంపెనీ నుంచే అవి లోపంతో వచ్చాయని బోయింగ్ తెలిపింది. అయితే, వాటిని విమానాల్లో అమర్చలేదని చెప్పింది.

# ఐరాస భద్రతా మండలిలో చైనా వైఖరిని ఎండగట్టిన భారత్




ఢిల్లీ: ఉగ్రవాదచర్యలకు పాల్పడుతున్న దుండగులను ఐరాస భద్రతా మండలి ఉగ్రవాదుల జాబితాలో చేర్చకుండా అడ్డుకొనేందుకు భద్రతామండలిలోని కొన్ని శాశ్వత సభ్యదేశాలు వీటోను వినియోగించడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఐరాస భద్రతా మండలి సమావేశంలో భారత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనాను లక్ష్యంగా చేసుకొని మాట్లాడుతూ " ఉగ్రవాదులకు సంబంధించి సరైన ఆధారాలు సమర్పించిన సమయంలో ఉగ్రవాదుల జాబితాలో చేర్చకుండా ఏవేవో కారణాలతో అడ్డుపడుతూ... ఉగ్రవాద నిరోధంపై కట్టుబడి ఉన్నట్లు మాట్లాడటం రెండు నాల్కల ధోరణకి నిదర్శనం" అని దుయ్యబట్టారు. గతేదాది పాక్ ఉగ్రవాది సాజిద్ మీర్‌ను ఐరాస 161 అల్‌ఖైదా ఆంక్షల కమిటీ జాబితాలో చేర్చాలని అమెరికా ప్రతిపాదించింది. చైనా సాంకేతిక కారణాలను చూపుతూ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ లిస్టింగ్ చేసిన నిర్ణయాలు తెలుస్తాయని... కానీ, నిరాకరించిన ప్రతిపాదనల వివరాలు మాత్రం బహిర్గతం కావడంలేదని కాంబోజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఐరాస శాంతి పరిరక్షక దళంలో అత్యధికంగా బలగాలను పంపిస్తున్న దేశం భారత్ అని కాంబోజ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. "శాంతి పరిరక్షక బలగాలను సమకూర్చే దేశాల ఆందోళనలను పరిశీలనలోకి తీసుకోవాలని కోరుతున్నాం. భద్రతా మండలి అజెండాను పునఃసమీక్షించాల్సిన అవసరముంది. సంబంధం లేని అంశాలను తొలగించాలి" అని డిమాండ్ చేశారు. తృతీయ ప్రపంచదేశాల్లో పనిచేసే ఐరాస అనుబంధ సంస్థలు కొందరికి అనుకూలంగా పనిచేయడం.. అస్పష్ట విధానాలు అనుసరించడం వంటివి సంస్థ ప్రమాణాలకు విరుద్ధమన్నారు. వాటి నిర్ణయాల్లో పారదర్శకత లోపించిందన్నారు.

# గీతాంజలి మృతి వెనుక ఉన్న ఆ ఇద్దరు వైసీపీ యువనేతలు ఎవరు ?

